వేదాంతభేరి

మార్చి 2021

రూ. 10/-

Regd.No. TRP / 123 / 2021 - 23 March 2021 Rs.10/- R.No.8139/63

Date of Publication 26-02-2021, Permitted to post : 29th, 30th every month.

శ్రీ శుకబ్రహ్మాశ్రమ గోశాల

శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో గోపూజ

ఈ పేజీ స్థల దాతలు

సుభద్రా చారిటబుల్ ట్రస్టు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం

వేదాంతభేరి

మార్చి, 2021

రూ. 10/-

28-01-2021 పౌర్ణమి నాడు పుల్లారెడ్డి కండ్రిగ, గిరిజనవాడలో చెంచులక్ష్మికి పూజ

మరియు అన్నదానం (శుకబ్రహ్మాశ్రమం వారిచే)

ఓం వేదాంతభేరి ఓం

సంస్థాపకులు : శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

సంపుటము : 54 మార్చి 2021 సంచిక : 03

సంపాదకులు

శ్రీ విద్యాస్వరూపానందగిరి స్వాములవారు

సంపాదక మండలి

శ్రీ సంపూర్ణానందగిరి స్వాములవారు

శ్రీవిజయానంద బ్రహ్మచారి

కె.ఈశ్వర్

డాక్టర్ సముద్రాల లక్ష్మణయ్య,శిరోమణి, ఎం.ఎ.,

డాక్టర్ కె.సర్వోత్తమరావు,ఎం.ఎ., పి.హెచ్.డి.,

శాశ్వత పోషక చందా రూ. 2000/- అంతకుమించి

సంవత్సర చందా రూ. 100/-లు , విడి సంచిక రూ. 10/-లు

విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిలు) 20 డాలర్లు

చందా పంపవలసిన అడ్రసు : శ్రీ శుకబ్రహ్మాశ్రమము,
స్వామి విద్యాప్రకాశానంద నగర్,
శ్రీ శుకబ్రహ్మాశ్రమము (పోస్టు)
శ్రీకాళహస్తి, పిన్ - 517640
ఫోన్ : 08578- 222239

చందాదారులు ఉత్తర ప్రత్యుత్తరాలలో తమ చందా నెంబరు తప్పక వ్రాయవలెను.

Printed & Published by Sri Vidyaswarupanandagiri swami on behalf of Sri Sukabrahma Ashramam and Printed by B.Viswanadham at C.N. Printer, TIRUPATI, Andhra Pradesh; Published at Sri Sukabramhasramam, Swami Vidyaprakashananda Nagar, Sri Sukabramhasramam Post, Srikalahasti-517 640, Chittoor Dist., Andhra Pradesh.

Editor : SRI VIDYASWARUPANANDA GIRI SWAMI

ॐ వేదాంతభేరి ॐ

అనుష్ఠాన వేదాన్తాన్ని బోధించు మాసపత్రిక

సంపుటము : 54   మార్చి 2021   సంచిక : 03

విషయ సూచిక

01. ప్రార్థన - 05

02. నిందాస్తుతులు -శ్రీవిద్యాప్రకాశానందగిరిస్వాములవారు - 06

03. సద్గురు వాణి - శ్రీసద్గురు మలయాళస్వాములవారు - 11

04. సాధన పంచకము - శ్రీ సంపూర్ణానందగిరి స్వాములవారు - 13

05. శ్వేతాశ్వతరోపనిషత్తు- శ్రీశంకరభగవత్పాదుల వారి సంబంధ భాష్యానువాదం - శ్రీ శంకరానందగిరి స్వాములవారు - 15

06. ప్రయాణము - శ్రీ సర్వాత్మానందగిరిస్వాములవారు - 18

07. రమణీయ రామాయణం - శ్రీ డా॥ సముద్రాల లక్ష్మణయ్య - 22

08. భక్తి పరిమళం - ఆచార్య కె. సర్వోత్తమరావు - 26

09. శ్రీమదాంధ్ర భాగవతం - తృతీయ స్కందం - ఆచార్య డా॥ జక్కంపూడి మునిరత్నం - 32

10. నరసింహావతార ప్రశస్తి - ఆర్. శోభాదేవి - 36

11. వార్తలు - 42

ముఖచిత్రం - అమరనాథ శివలింగము

11-03-2021 మహాశివరాత్రి
25-03-2021 నృసింహద్వాదశి
27-03-2021 కామదహనం - హోలీ
28-03-2021 శ్రీచైతన్య ప్రభు జయన్తి
28-03-2021 అయ్యప్ప జయన్తి

ఇందులోని వ్యాసముల భావములకు వ్యాస రచయితలే బాధ్యులు

ప్రార్థన

01. ఓం ప్రభుం ప్రాణనాథం విభుం విశ్వనాథం,
జగన్నాథ నాథం సదానంద భాజమ్ ।
భవద్భవ్య భూతేశ్వరం భూతనాథం
శివం శంకరం శంభు మీశానమీడే ॥

02. ఓం గళే రుండమాలం తనౌ సర్పజాలం
మహాకాలకాలం గణేశాదిపాలమ్ ।
జటాజూట గంగోత్తరంగైర్విశాలం
శివం శంకరం శంభు మీశాన మీడే ।

03. ఓం ముదామాకరం మండనం మండయంతం
మహామండలం భస్మభూషాధరం తమ్ ।
అనాదిం హ్యపారం మహామోహమారం
శివం శంకరం శంభు మీశానమీడే॥

04. ఓం వటాధో నివాసం మహాట్టాట్టహాసం,
మహాపాపనాశం సదా సుప్రకాశమ్ ।
ఉమేశం గణేశం గిరీశం మహేశం
శివం శంకరం శంభుమీశానమీడే ॥

05. ఓం గిరీంద్రాత్మజా సంగృహీతార్ధదేహం
గిరౌ సంస్థితం సర్వదా పన్నగేహమ్ ।
పరబ్రహ్మ బ్రహ్మాదిభిర్వంద్యమానం
శివం శంకరం శంభు మీశానమీడే ॥

06. ఓం కపాలం త్రిశూలం కరాభ్యాం దధానం
పదామ్భోజ నమ్రాయ కామం దదానమ్ ।
వలీవర్ధయానం సురాణాం ప్రధానం
శివం శంకరం శంభు మీశానమీడే ॥

నిందాస్తుతులు

- శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

ఒకప్పుడు బుద్ధదేవుడు పాదచారియై పోవుచుండెను. మార్గమధ్యమున ఒకడు కనుపించి అదేపనిగా బుద్ధుని దూషింప మొదలిడెను. కాని ఆ దూషణలను బుద్ధుడే మాత్రము సరకు కొనక తన దారిన తాను పోవుచుండెను. అపుడా పాంథుడు బుద్ధుని ఆపి 'అయ్యా! మిమ్ములను చాల సేపటి నుండి తిట్టుచున్నాను గదా ! మీకేమీ బాధకలుగలేదా యేమి?' అని ప్రశ్నింప అందులకు తథాగతుడిట్లు సమాధానమిచ్చెను -

"నాయనా! మీ యింటికి ఎవరైన అతిథి వచ్చినచో అతనిని ఆదరించి మర్యాద చేసినపుడు మాత్రమే అతడు మీ ఆతిథ్యమును స్వీకరించి మీ యింటిలో తిష్ఠవేయును. అట్లు కాక, అతని విషయమై ఏమియు పట్టించుకొనక ఉపేక్షాభావము కలిగియున్నచో అతడు చూచి చూచి వెనుకకు వెడలిపోవును గదా! అట్లే నీవున్ను దూషించుచున్నావు. ఆ దూషణను నేను స్వీకరించినచో మాత్రమే నాకు బాధ కలుగును. ఆ ప్రకారము నేను చేయలేదు. ఆ దూషణయెడల ఉపేక్షాభావమును వహించితిని. అందుచే అయ్యది మరల నీయొద్దకే వచ్చి చేరినది" బుద్ధుని ఆ వాక్యములచే ఎదుటివానికి కనువిప్పు కలిగినది.

మహనీయులైన వారు ఎన్నియో యుక్తులచేతను, ఉపాయముల చేతను మనోవికారములను జయించుచుందురు. నిందా వాక్యములచే ప్రభావితుడు కాకుండుట కొఱకై ఒక మహనీయుడవలంబించిన పద్ధతిని చూడుడు -

మన్నిందయా యది జనః పరితోషమేతి

నన్వప్రయత్న సులభోఽయమనుగ్రహో మే

శ్రేయోర్థినో హి పురుషాః పరసౌఖ్యహేతోః

దుఃఖార్జితాన్యపి ధనాని పరిత్యజన్తి.

"నన్ను తిట్టి ఎవడైనా సంతోషపడుచో, అది నా అదృష్టము. ఎందుకనగా ఇతరులకు సంతోషమొనగూర్చు నిమిత్తము ఎంతయో డబ్బు ఖర్చు పెట్టి కొందఱు సత్రములను కట్టించుదురు. కొందఱు బావులను త్రవ్వించుదురు. కొందఱు అన్నదానము చేయుచుందురు. కొందఱు వస్త్రాదులను సమర్పించు చుందురు. కాని నేను ఒక్కపైసా ఖర్చుచేయక ఒకనికి సంతోషము కలుగుటకు కారణభూతుడగుచున్నాను. నన్ను తిట్టి ఒకడు సంతోషపడుచున్నాడనగా, అతని సంతోషమునకు నేనే కారకుడను గదా! నా వలనే కదా అతనికి అంత ఆనందము కలిగినది. ఆహా! ఇతరుల ఆనందము కొఱకై జనులు వేలకు వేలు రూప్యములు ఖర్చు పెట్టుచుండ, ఏమాత్రము ఖర్చుచేయకయే నేనొకనికి సంతోషమును కలుగజేయుచున్నాను గదా!"- అని ఒక మహ నీయుడు తనలో భావించుకొని నిందలకు అతీతుడై నిలచెను.

సామాన్య పరిస్థితులలో అందరును ప్రశాంతముగనే కనిపించుదురు. కాని జీవితములో కొన్ని ఒడిదుడుకులు సంభవించినపుడు, జనులు తమపై నిందలు మోపినపుడు, అభాండములు విసరినపుడు సామాన్యులు తలక్రిందులై పోవుదురు. వారి పరిస్థితి దాదాపు పిచ్చిపట్టినట్లగును. కాని వివేకవంతుడు స్థితప్రజ్ఞుడై, మేరుసమ గంభీరుడై దూషణ భూషణములకు రవ్వంతైనను చలింపక యుండును. గాలి వీచునపుడు గుండురాయి, ఎండుటాకు రెండును ఒకేచోట నిశ్చలముగనుండును. పెనుగాలి వీచినచో ఆకు ఎగిరి ఆమడ దూరముపడును. గుండురాయి యథాప్రకారము కదలక మెదలక

నుండును. ఇదియే జ్ఞానికి,అజ్ఞానికి గల భేదము. జ్ఞాని నిందలకు జంకడు. అజ్ఞాని నిందలకు భయపడిపోవును. చిత్తవికలత్వమును బొందును.

ఒకింత వివేకమును ఉపయోగించి చూచినచో ప్రపంచమున మనోవికారములకు అస్కారమే యుండదు. వివేకరహితునకే చిత్తవైకల్యము సంభవించునుగాని వివేకయుక్తుడగు జ్ఞానికి కాదు.

పొగడబడువాడు మఱియును పొగడువాడు

తిట్టబడువాడు మఱియు తిట్టువాడు

ఒక్కడైయుండ స్తుతినిందలున్నె చెపుమ

స్వాంతమున నివ్విదంభున శాంతినొంది

ఎత్తిపాడుము కంఠము ఎత్తిపాడు

యతివరాధీర ఓం తత్సదనుచు పాడు.

వివేకానందుల పై వాక్యములీ సందర్భమున జ్ఞప్తియందుంచుకొనదగినవి. అంతయు ఒకే ఆత్మస్వరూపమని భావించువానికి లోకములో ఏ బెడదయునుండదు. అతడెట్టి పరిస్థితులలో నైనను మనస్సును సమన్వయ పఱచుకొని పోగలడు. ఆత్మతత్త్వము తెలియని అవివేకులకే ప్రపంచమున అడుగడుగున ఆపత్తులు సంభవించుచుండును. దుఃఖము వెన్నంటుచుండును. జ్ఞాని నిత్యానిత్య వస్తువివేకము కలవాడై, ఆత్మయందు స్థితిగలిగి నశ్వరములగు ప్రాపంచిక విషయములందు తటస్థుడై, నిర్వికారుడై, సమచిత్తుడై యుండును. అతని చిత్తము శీతోష్ణ, సుఖదుఃఖ, మానావమానాది ద్వంద్వములందు సమత్వమును సాధించగలిగి యుండును. అభ్యాసముచే ప్రతివానికి అట్టి నిర్వికార స్థితి తప్పక ఉదయించగలదు.

పూర్వకాలమున ఒకానొక గురువు తన శిష్యునికీ ప్రకారముగ బోధించెను-నాయనా ! నిందాస్తుతులు కేవలము మనస్సుయొక్క

వికారములు మాత్రమే యని తెలిసికొనుము. మఱియు ఈనాడు నిన్ను స్తోత్రము చేయువాడు తన స్వార్థమునకేదైన నీ వలన లోటు జరిగినచో రేపు నిన్ను దుయ్యబట్టుటకు సిద్ధముకాగలడు. అట్టిచో అతడు కావించిన స్తోత్రమున కేదైన విలువ యుండునా. కావున స్తోత్రములకు పొంగిపోరాదు. వందిమాగధులు చేయు స్తోత్రములకు అవివేకులగు రాజులే ఉబ్బిపోవుదురు. కాని వివేకవంతులగు వారు కాదు. అట్లే జనులు కావించు స్తుతి నిందలకు సామాన్యులే ప్రభావితులగుదురు. కాని ఒకింత విచారణ జరుపువారు కాదు.

కొందరు ఈ ప్రకారముగ చెప్పుదురు- "నేనేమియు తప్పు చేయలేదు. వాడు అకారణముగ నన్ను తిట్టుచున్నాడు" అని. నాయనా! నీ వేమియు తప్పు చేయలేదా? ఒక పెద్దతప్పు" చేసియే యున్నావు. క్రిందటి జన్మలో ఆత్మ సాక్షాత్కారమునకై నీవు ప్రయత్నము సల్పలేదు. అదియే గొప్ప తప్పిదము. నేను ప్రయత్నము సల్పలేదని మీకెట్లు తెలియును అని అందువేమో! క్రిందటి జన్మలో నిజముగా నీవు ఆత్మజ్ఞానమును సంపాదించి యుండినచో నీకు జన్మరాహిత్యమే సిద్ధించియుండెడిది. ఇపుడు పుట్టెడివాడవు కాదు. అట్లు కాక నీ విపుడు జన్మించినావు. కాబట్టి పూర్వజన్మమున మోక్ష ప్రయత్నము నీవు చేయలేదనియే అర్థము. అది ఎంత పొరపాటు! ఎంత తప్పిదము. 'మఱి నేనేమియు తప్పు చేయలేదే' యని నీ వెట్లనగలవు? నీవు పూర్వజన్మలో బంధరాహిత్యమునకై ప్రయత్నము చేయకపోవుట బ్రహ్మాండమైన పొరపాటు కదా! కావున నీవు గొప్ప అపరాధమును చేసియే యున్నావు' - అని భావించుకొని 'వాడు నన్ను అకారణముగ తిట్టలేదు' కారణమున్నందువలననే తిట్టినాడు. కావున నేనెందులకు దానిచే బెడసిపోవలెను? అని ఈ ప్రకారముగ నీలో నీవు సమన్వయ పఱచుకొని శాంతి నొందుము."

నమేఽపరాధః కిమకారణం నృణాం
మదభ్యసూయేత్యపి నైవ చిన్తయేత్
న యత్కృతా ప్రాగ్భవబంధనిష్కృతి
స్తతోఽపరాధః పరమోను కిం భవేత్.

అను ఈ శ్లోకము నేను చెప్పిన భావమునే స్పష్టీకరించుచున్నది. కాబట్టి నాయానా ! నిత్య వ్యవహారమందు బహు మెలకువతో నుండుము. జనుల యొక్క పొగడ్తలకు, దూషణములకు ఏ మాత్రము ప్రభావితుడవు కాకుము.

శ్రీ రామకృష్ణ బోధామృతము

- శ్రీరామకృష్ణ పరమహంస

1. భగవంతుణ్ణి సాక్షాత్కరించుకోవడానికి తీవ్ర వైరాగ్యం ఉండాలి. భగవన్మార్గంలో అవరోధాలుగా తోచేవాటిని తత్క్షణమే వదలిపెట్టాలి. తరువాత చూచుకోవచ్చులే అని వాయిదాలు వేసుకోకూడదు. కామ కాంచనాలు భగవన్మార్గంలోని అవరోధాలు. వాటినుండి మనస్సును ఉపసంహరించుకోవాలి. మీరు భగవంతునిపట్ల భక్తిని అలవరచుకోండి.

2. సత్యాన్ని పలకడమే కలియుగంలో తపస్సు. కలియుగంలో ఇతర తపస్సులు చేయడం ఎంతో కష్టము. సత్యాన్ని అంటిపెట్టుకొని ఉంటే భగవంతుణ్ణి పొందగలము. తులసీదాస్ దోహా ఒకటి ఇలా వుంది. 'సత్యకథా అధీనతా పర స్త్రీ మాతృసమాన్, ఇస్‌సే హరి న మిలేతో తులసీ ఝూట్=అబద్ధం జబాస్" - సత్యం పలకడం, భగవంతునిపై ఆధారపడి ఉండడం, పరస్త్రీని తల్లిగా చూడడం, వీటి ద్వారా భగవంతుడు లభించనట్లైతే తులసీదాస్ అసత్యవాదే" అని.

సద్గురు వాణి

- శ్రీ సద్గురు మలయాళస్వాములవారు

1. మనస్సు దేనిని చూచునో దానియొక్క స్వభావము తనయందారోపించుకొని గంతులు వేయుట సాధారణమైనవారి నైజగుణము. దీనికి దృష్టాంతము ఏమనగా - ఒక పరిశుద్ధ బ్రహ్మనిష్ఠుని జూచునప్పుడెట్టివారి మనస్సైనను ఒకవిధమగు శాంతి నమ్రతల నొందును. ఆలాగుననే ఒక క్రూరుని చూచునప్పుడు వాని యొక్క గుణస్వభావముతో గూడినదై పరిణమించును.

2. గుణత్రయములు (మూడు గుణాలు)గొప్ప రోగియైన వానికి వాత-పిత్త-శ్లేష్మ నాడుల మార్పువలె నిమిష నిమిషమునకు మారుచుండును. నాడులను కనిపెట్టి వైద్యుడు జాగరూకతతో మందును ఇచ్చునట్లు బ్రహ్మనిష్ఠులు గుణత్రయ పరిణామమును కనుగొని శ్రవణ మననమునకై ప్రయత్నింపక పోయిరేని అపాయమునకు కారణమగును.

3. బేల్‌దార్లు అనగా ఇల్లు కట్టువారు మహాహర్మ్యముల నిర్మింతురు. అయితే పాపము వారు వానిలో నివసించి సుఖమును పొందుటలేదు. ఆలాగున అనుష్ఠానము లేని వేదాన్తులు కొందరు మహామనోహరముగ నుపన్యాసముల నిచ్చుచుందురు. గ్రంథమును కూడ వ్రాయిచుందురు. అయితే పాపము దానిలో గల దివ్యసుఖమును వారనుభవించుట లేదు. అది అనుష్ఠానమును గల్గి భక్తులై, విరక్తులైన ముముక్షువులే అనుభవించి సుఖించుదురు.

4. ఒక వస్త్రమునకు రంగు అద్దునప్పుడు దానియందు గల గంజి, పిండి మొదలైన మాలిన్యములను ముందుగా ఉతికి శుద్ధపరచవలయును. లేనిచో ఆ వస్త్రము నీటిలో తడిపిన వెంటనే ఆ రంగు వదలిపోవును.

ఆలాగున అమనస్క బోధయను స్వరూప జ్ఞానములు ఉపదేశించుటకు ముందుగా అంతఃకరణ శుద్ధి కొఱకు పుణ్యకర్మానుష్ఠానము, నిర్మల దినచర్య, దైవభక్తి కలిగియుండవలయును. ఇవి లేనివారికి స్వరూప జ్ఞానము శాశ్వతముగ నిలువజాలదు.

5. ప్రభాత కాలములో మన నీడ చాల పొడవై కనిపించినను సూర్యుడు పైకి పైకి పోయి తన ఛాయ తగ్గి సరిగా మధ్యాహ్నమున తనలో లయమొందు నట్లు, మనస్సను సూర్యుడు స్వరూపస్థితి నుండి ఎంతెంత ప్రపంచ ముఖముగా వాలుచుండునో వారికి మాయ అంత అపారమై కనిపించును. ఎవరి మనస్సు అనుష్ఠానాదులచే ఎంతవరకు ఊర్ధ్వగామిగా పోవునో అంతకంతకు ప్రకృతి క్షయించి పూర్ణ ప్రబోధ స్థితిలో ఆత్మ కన్యముగా ప్రపంచము కనిపించదు.

6. రాత్రి కాలములో నక్షత్రములు స్పష్టంగా ప్రకాశించు చుండినను, సూర్యుడు ప్రకాశించునపుడు మాయమైపోవునట్లు అజ్ఞాన దశయందున్న వారికి ఇంద్రియవిషయవృత్తులుండునే గాని ప్రబోధ జ్ఞానమను సూర్యుడుద యించునపుడు ఉండవు.

శ్రీ సద్గురు ఆరాధన

పూజ్య గురుదేవులు శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి 23వ ఆరాధనోత్సవాలు ఆశ్రమంలో ప్లవనామ సంవత్సర చైత్ర శుద్ధ చతుర్దశి నుండి చైత్ర బహుళ తదియ వరకు నాల్గు రోజులు జరుగును.

26-04-2021వ తేది సోమవారం శ్రీ స్వాములవారి 23వ ఆరాధన.

29-04-2021వ తేది గురువారం శ్రీస్వాములవారి 108వ జన్మదినము.

మధ్యలో 27-04-2021వ తేది, 28-04-2021 తేదీలలో ఆశ్రమ వార్షికోత్సవాలు జరుగును. **ఇట్లు**

ఆరాధనోత్సవ సంఘము.

సాధన పంచకము

(గత సంచిక తరువాయి) - శ్రీ సంపూర్ణానందగిరి స్వాములవారు

స్వాద్వన్నం న తు యాచ్యతామ్ ।

రుచికరమైన ఆహారమును కోరబడకుండవలెను. సాధకుడైనవాడు సత్త్వగుణముగలవాడు ఎల్లపుడు రుచికరమైన ఆహారములనే తినాలి అనే కోరిక గలిగియుండరాదు. జిహ్వేంద్రియమునకు తాను వశుడు కావద్దు. అది తనకు వశము కావాలి. ఉదా ॥ చేపకు రుచికరమైన వస్తువు ఎర. ఎర అనగా వానపాములాగ చిన్న జంతువు. చేపలు పట్టేవాడు ఆ ఎరలను సంపాదించి దానిని ఒక సూదికి పెట్టి గాలము నీటిలో వేయును. చేప ఆ రుచికరమైన ఎరను తినడానికి వచ్చి సూదిలో గ్రుచ్చుకొని జాలరివశమై పోయి తన ప్రాణములనే పోగొట్టుకొనుచున్నది. ఆ విధముగా రుచికరమైన వస్తువులే తింటూ అభ్యాసము చేసుకొనే మానవుడు అవి దొరకనపుడు అధిక బాధకు గురియగును. వాటి కొరకై అధర్మ మార్గమునసరించును. పాపమున్ను సంభవించును. దుఃఖములను పొందును. కనుక స్వాద్వన్నమును యాచింపకుము అని ఆచార్యులవారు 27వ సాధనలో తెలిపిరి.

విధివశాత్ ప్రాప్తేన సంతుష్యతామ్ ।

ప్రారబ్ధకర్మ వశమున ప్రాప్తించిన అన్నాదులతో సంతోషింపబడవలెనని వాక్య భావము.

విధి అనే పదశబ్దమునకు అనేకార్థములున్నవి. బ్రహ్మ, యాగోపదేశక గ్రంథము, విధానము, విధాయకము, వేదము, పురాకృతకర్మము, ఆజ్ఞాపించుట, క్రియ ఈమొదలగు అర్థములు కలవు. ఇచ్చట విధి శబ్దముచేత పురాకృతకర్మము అని గ్రహించవలెను. ఈ శుభాశుభ కర్మఫలం అనుభవమునకు వచ్చినపుడు దానిని ప్రారబ్ధమందురు. ఈ ప్రారబ్ధము

అట్టిగున అమనస్క బోధయను స్వరూప జ్ఞానములు ఉపదేశించుటకు ముందుగా అంతఃకరణ శుద్ధి కొఱకు పుణ్యకర్మానుష్ఠానము, నిర్మల దినచర్య. దైవభక్తి కలిగియుండవలయును. ఇవి లేనివారికి స్వరూప జ్ఞానము శాశ్వతముగ నిలువజాలదు.

5. ప్రభాత కాలములో మన నీడ చాల పొడవై కనిపించినను సూర్యుడు పైకి పైకి పోయి తన ఛాయ తగ్గి సరిగా మధ్యాహ్నమున తనలో లయమొందు నట్లు. మనస్సను సూర్యుడు స్వరూపస్థితి నుండి ఎంతెంత ప్రపంచ ముఖముగా వాలుచుండునో వారికి మాయ అంత అపారమై కనిపించును. ఎవరి మనస్సు అనుష్ఠానాదులచే ఎంతవరకు ఊర్ధ్వగామిగా పోవునో అంతకంతకు ప్రకృతి క్షయించి పూర్ణ ప్రబోధ స్థితిలో ఆత్మ కన్యముగా ప్రపంచము కనిపించదు.

6. రాత్రి కాలములో నక్షత్రములు స్పష్టంగా ప్రకాశించు చుండినను, సూర్యుడు ప్రకాశించునపుడు మాయమైపోవునట్లు అజ్ఞాన దశయందున్న వారికి ఇంద్రియవిషయవృత్తులుండునే గాని ప్రబోధ జ్ఞానమను సూర్యుడుద యించునపుడు ఉండవు.

శ్రీ సద్గురు ఆరాధన

పూజ్య గురుదేవులు శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి 23వ ఆరాధనోత్సవాలు ఆశ్రమంలో ప్లవనామ సంవత్సర చైత్ర శుద్ధ చతుర్దశి నుండి చైత్ర బహుళ తదియ వరకు నాల్గు రోజులు జరుగును.

26-04-2021వ తేది సోమవారం శ్రీ స్వాములవారి 23వ ఆరాధన.

29-04-2021వ తేది గురువారం శ్రీస్వాములవారి 108వ జన్మదినము.

మధ్యలో 27-04-2021వ తేది, 28-04-2021 తేదీలలో ఆశ్రమ వార్షికోత్సవాలు జరుగును.

ఇట్లు

ఆరాధనోత్సవ సంఘము.

సాధన పంచకము

(గత సంచిక తరువాయి) - శ్రీ సంపూర్ణానందగిరి స్వాములవారు

స్వాద్వన్నం న తు యాచ్యతామ్ ।

రుచికరమైన ఆహారమును కోరబడకుండవలెను. సాధకుడైనవాడు సత్త్వగుణముగలవాడు ఎల్లపుడు రుచికరమైన ఆహారములనే తినాలి అనే కోరిక గలిగియుండరాదు. జిహ్వేంద్రియమునకు తాను వశుడు కావద్దు. అది తనకు వశము కావాలి. ఉదా ॥ చేపకు రుచికరమైన వస్తువు ఎర. ఎర అనగా వానపాములాగ చిన్న జంతువు. చేపలు పట్టేవాడు ఆ ఎరలను సంపాదించి దానిని ఒక సూదికి పెట్టి గాలము నీటిలో వేయును. చేప ఆ రుచికరమైన ఎరను తినడానికి వచ్చి సూదిలో గ్రుచ్చుకొని జాలరివశమై పోయి తన ప్రాణములనే పోగొట్టుకొనుచున్నది. ఆ విధముగా రుచికరమైన వస్తువులే తింటూ అభ్యాసము చేసుకొనే మానవుడు అవి దొరకనపుడు అధిక బాధకు గురియగును. వాటి కొరకై అధర్మ మార్గముననుసరించును. పాపమున్ను సంభవించును. దుఃఖములను పొందును. కనుక స్వాద్వన్నమును యాచింపకుము అని ఆచార్యులవారు 27వ సాధనలో తెలిపిరి.

విధివశాత్ ప్రాప్తేన సంతుష్యతామ్ ।

ప్రారబ్ధకర్మ వశమున ప్రాప్తించిన అన్నాదులతో సంతోషింపబడవలెనని వాక్య భావము.

విధి అనే పదశబ్దమునకు అనేకార్థములున్నవి. బ్రహ్మ, యాగోపదేశక గ్రంథము, విధానము, విధాయకము, వేదము, పురాకృతకర్మము. ఆజ్ఞాపించుట, క్రియ ఈమొదలగు అర్థములు కలవు. ఇచ్చట విధి శబ్దముచేత పురాకృతకర్మము అని గ్రహించవలెను. ఈ శుభాశుభ కర్మఫలం అనుభవమునకు వచ్చినపుడు దానిని ప్రారబ్ధమందురు. ఈ ప్రారబ్ధము

వలన ఉత్తమాది జన్మలు ప్రాప్తమగును.

విధివశాత్ అనగా ప్రారబ్ధకర్మ వశము వలన ప్రాప్తించిన దానితో సంతోషమును పొందవలెనని చెప్పుచున్నారు.

సుఖము గలిగిన ప్రారబ్ధమే కారణం. దుఃఖము గలిగినా ప్రారబ్ధమే కారణం. తల్లి గర్భంలోనున్నప్పటి నుండి పుట్టి మరల మరణించే వరకు జరుగు జీవన యాత్రను ప్రారబ్ధమందురు. ఆరంభించిన కర్మయేప్రారబ్ధము- "వర్తమాన శరీరారంభకం కర్మ" ఇది లక్షణం. సుఖదుఃఖములకు ఆశ్రయమైన ప్రస్తుత దేహమునకు కారణముగా నుండెడి కర్మ అని భావము. "ప్రారబ్ధం భోగతోనశ్యేత్" ఇది అనుభవముతోనే నశిస్తుంది. ఇంకొక రీతిలో పోదు. జపం, పూజలు చేస్తే ప్రారబ్ధంతో దుఃఖాలు, కష్టాలు అనుభవించక్కర్లేదు అని కొందరి అభిప్రాయముండవచ్చు. ఎక్కువ కష్టం కాకుండా, తక్కువ కష్టాలతో అనుభవమని ఇచట చెప్పుకోవాలి. పూజాదుల వలన పోకపోతే వాటికోసమై పూజలు ఎందుకు చేయాలి? అనే ప్రశ్న వస్తుంది. ఈ పూజాదుల వలన మనస్సు శాంతిని బొంది, దుఃఖము గూడా కర్మఫలమని భావించి సుఖప్రాయముగా దుఃఖమును అనుభవించును. పూజాదులవలన మనస్సు ప్రశాంతిని బొంది, పుణ్య ఫలం గూడ వచ్చి ఉత్తర జన్మకు గూడ సుఖసాధనములను ప్రసాదించును. కర్మ ఎపుడూ వ్యర్థము గాదు. ఫలసిద్ధి గలుగుచునే యుండును. మానవుడు ప్రయత్నము చేయవలెను. ఉద్యోగముగాని, వ్యవసాయముగాని, వ్యాపారము గాని అలత్వములేక ప్రయత్న పరుడై చేయవలెను. వచ్చిన ఆదాయ వస్తు సామగ్రి భాగ్యహోదులతో తృప్తిని జెందవలెను. అనగా సంతోషింపవలెను. ఆత్మజ్ఞానము, ధర్మాధర్మ విభాగ జ్ఞానము ప్రారబ్ధాధీనం కాదు. నా ప్రారబ్ధంలో భక్తి లేదు, జ్ఞానము లేదు అనకూడదు. అది ప్రయత్న సాధ్యము. ఈ విధముగా శ్రీ ఆచార్యుల వారు 28వ సాధనలో తెలిపిరి.

శ్వేతాశ్వతరోపనిషత్తు

శ్రీ శంకర భగవత్పాదులవారి సంబంధ భాష్యానువాదం

అనువాదకులు - ఆచార్య శంకరానందగిరి స్వాములవారు,

(గత సంచిక తరువాయి)

శం.భా. పూర్వపక్షం (అనువాదం) పైన మీరు తెల్పిన విధంగా సమస్త కర్మలు దేవతాది లోకాలు పొందుటకు కారణమైనందున బంధకారణమే కదా!

శం.భా. సమాధానం – మీరనేది సత్యం. కర్మలు స్వయంగా బంధకారణమే. దానికి శ్రుతి– 'కర్మచేత పితృలోకం పొందుతారు.' 'కర్మలన్నీ పుణ్యలోకాలకే కారణాలు' 'ఇష్టాపూర్త కర్మలు సర్వశ్రేష్ఠమని భావించేవారు మూఢులు. ఇతర శ్రేయః సాధనలను తెలిసినవారు కాదు. అలాంటి వారు స్వర్గలోకంలో దివ్యస్థానాన్ని ఎంచుకుని తమ పుణ్యకర్మల ఫలాన్ని అనుభవించే కొరకు దివ్య శరీరాన్ని బొంది కర్మఫలానుభవం తరువాత మనుష్య లోకాన్ని లేక ఇతర నికృష్టమైన పశుపక్ష్యాది శరీరాలను గాని పొందుతారు' 'కర్మల యందనాసక్తులైనవారే పారదర్శకులౌతారు' 'జ్ఞానులు కర్మప్రధానులు కారు' 'సకాములై కేవల వేదధర్మాలయందు నిరతులైనవారు జననమరణాలతో తిరుగుతూ వుంటారు.' 'కాని ఫలాన్ని కోరకుండా ఈశ్వరానుగ్రహం కొరకు కర్మలను చేయువారు మోక్షసాధనమైన జ్ఞానానికి సాధనమగు అంతఃకరణ శుద్ధి రూప సాధన పారంపర్యంగా మోక్షసాధనమవుతుంది. నిష్కామకర్మలు చేసినందున వాటి ఫలం అంతఃకరణశుద్ధి మాత్రమే. అందుకే భగవంతుడు భగవద్గీతలో–ఈశ్వరార్పణ బుద్ధితో ఫలాన్ని ఆశించకుండ కర్మలు చేసినందున తామరాకును నీరు అంటనట్లు సాధకుడు పాపాలను అంటదు. మనో వాక్కాయాది ఇంద్రియాలచేత కర్మఫలాన్ని ఆశించకుండ సాధకులైనవారు

చిత్తశుద్ధి కొరకు కర్మలను చేస్తుంటారు.' 'ఏదేది చేస్తావో, తింటుంటావో' యజ్ఞం. దానం. తపస్సులను చేస్తుంటావో ఓ అర్జునా! అవన్నీ నాకే అర్పణచేయి'. 'ఇలా చేసినందువలన శుభాశుభఫలరూప కర్మబంధనల చేత విముక్తుడవవుతావు. సంన్యాసయోగయుక్తుడవై ఈ జన్మలోనే కర్మబంధం చేత విడువబడి శరీర పతనానంతరం నన్నే పొందుతావు.'

శ్రీవిష్ణుధర్మోత్తర పురాణంలో గూడ చిత్తశుద్ధి అభావంచేత మోక్షాభావం, నిష్కామ కర్మలచేత చిత్తశుద్ధి తెలియజేయబడింది. అది ఎలాగంటే–

'సాధకుడు ప్రప్రథమం వేదాధ్యయనం తరువాత యజ్ఞానుష్ఠానం, తరువాత కర్మసన్యాసం, ఆ తరువాత జ్ఞానప్రాప్తి ఈరకంగా క్రమముక్తి కలుగుతుంది.' ' అనేక జన్మల నుండి ప్రాపంచిక సంబంధంతో సంపాదించిన పాపాలు నశించనంతవరకు జీవుని బుద్ధి పరమాత్మ వైపుకి తిరుగదు.' 'వేలసంవత్సరాలనుండి చేసిన జ్ఞానసాధనలు తపస్సమాధుల ద్వారా సంపాదింపబడిన పుణ్యంచేత పాపాలు నశించిన వారికే కృష్ణపరమాత్మ యందు నిశ్చల భక్తి కలుగుతుంది.' 'పాపకర్మల సంస్కారమే ఆత్యంతిక ముక్తికి విరోధి. అందువలన జననమరణ రూప సంసారానికి భయపడే జీవుడు ఆ పాపపుంజాన్ని నశింపజేసే దానికి ప్రయత్నించాలి.' 'పెద్ద పెద్ద సువర్ణాది దానాలు, పవిత్ర పుణ్య నదుల్లో తీర్థస్నానాలు, శాస్త్రానుకూల శారీరక మహాకష్టాలను సహించడం వీటన్నింటివలన పాపాలు శాంతిస్తాయి.' 'దేవతారాధన, వేదాలు, సచ్ఛాస్త్రాల శ్రవణం చేసినందున పవిత్ర తీర్థస్థానాలను దర్శించినందున, సద్గురు సేవ ద్వారా పాపబంధం శమిస్తుంది.'

యాజ్ఞవల్క్య మహర్షి గూడ జ్ఞానానికి చిత్తశుద్ధి అవశ్యకత, దానికి కావల్సిన సాధనను చెప్పుచున్నాడు. 'చిత్తశుద్ధి జ్ఞానోత్పత్తికి కారణమైనందున సాధకుడు మోక్షం కొరకు విశేషంగా చిత్తశుద్ధినే సాధించాలి' మాలిన్యం

గలిగిన అద్దంలో తన రూపాన్ని చూడలేనట్లు అంతఃకరణం వాసనా రహితం కానివారు ఆత్మజ్ఞానం పొందేదానికి అర్హులు కారు. 'ప్రస్తుతం చిత్తశుద్ధికి సాధనలు చెప్పుచున్నారు. 'గురుసేవ, వేదశాస్త్రార్థతాత్పర్య విచారణ, సత్కర్మానుష్ఠానం, సత్పురుషుల సాంగత్యం, సత్యవచనం, స్త్రీల దర్శన, స్పర్శన, సాంగత్య, రహస్య వార్తాలాపాదుల వర్జించుట, సమస్త ప్రాణుల యందు ఆత్మభావన,అపరిగ్రహం, కాషాయ వస్త్రధారణ, ఇంద్రియ నిగ్రహం, నిద్రాల సత్వాలను జయించుట, దేహతత్త్వవిచారణ, విషయ ప్రవృత్తియందు దోషదర్శనం,రజోగుణ, తమోగుణ నివృత్తిద్వారా సత్వగుణాభివృద్ధి చేసుకోవడం, ఏలాంటి కోరికలను కోరకుండుట, మనోనిగ్రహం, ఈలాంటి సాధనల ద్వారా అంతఃకరణ శుద్ధిని బొందిన సాధకుడు మోక్షాన్ని బొంద గలుగుతాడు'. 'వేదాలు, పురాణాలు, జ్ఞానాన్నిచ్చే ఉపనిషత్తులు, శ్లోకాలు, సూత్రాలు, భాష్యాలు ఇవి కాకుండ ఇంకేమైనా శాస్త్రాలుంటే, వాటి పారాయణ, యజ్ఞానుష్ఠానం, బ్రహ్మచర్యం, తపస్సు, ఇంద్రియనిగ్రహం, శ్రద్ధా. ఉపవాసాదులు, నిరాశ (ఏ వస్తువును కోరకుండుట) ఇవన్నీ చిత్తశుద్ధికి సాధనలు. అథర్వవేదీయ ఉపనిషత్తు గూడ చిత్తశుద్ధి ఆత్మజ్ఞానానికి కారణమని చెప్పింది. అది 'అనేక వేల జన్మల తరువాత పాపక్షయం అయినందున సాధన ద్వారా జనన మరణ సంసారాన్ని నశింపజేసే జ్ఞానరూప మహత్తర సాధనను సాధిస్తాడు.' 'చిత్తంలోని దోషాలు నశించి చిత్తం శుద్ధం నిర్మల మయినవాడు సమస్త భూతాలను అనగా సమస్త సృష్టిని ఆత్మస్వరూపంగానే భావిస్తాడు.' **బృహదారణ్యక ఉపనిషత్తులో** గూడ 'ఈ ఆత్మ తత్త్వాన్ని సాధకులైన వారు వేదపారాయణ, యజ్ఞ, దాన, తపస్సు, ఉపవాసాదుల ద్వారా తెల్సుకోవాలని అనుకుంటారు కాని వీటన్నింటిని శ్రుతి జిజ్ఞాస లేదా చిత్తశుద్ధికి కారణాలని సూచిస్తుంది. (సశేషం)

చిత్తశుద్ధి కొరకు కర్మలను చేస్తుంటారు.' 'ఏదేది చేస్తావో, తింటుంటావో యజ్ఞం, దానం, తపస్సులను చేస్తుంటావో ఓ అర్జునా! అవన్నీ నాకే అర్పణచేయి'. 'ఇలా చేసినందువలన శుభాశుభఫలరూప కర్మబంధనల చేత విముక్తుడవవుతావు. సంన్యాసయోగయుక్తుడవై ఈ జన్మలోనే కర్మబంధం చేత విడువబడి శరీర పతనానంతరం నన్నే పొందుతావు.'

శ్రీవిష్ణుధర్మోత్తర పురాణంలో గూడ చిత్తశుద్ధి అభావంచేత మోక్షాభావం, నిష్కామ కర్మలచేత చిత్తశుద్ధి తెలియజేయబడింది. అది ఎలాగంటే-

'సాధకుడు ప్రప్రథమం వేదాధ్యయనం తరువాత యజ్ఞానుష్ఠానం, తరువాత కర్మసన్యాసం, ఆ తరువాత జ్ఞానప్రాప్తి ఈరకంగా క్రమముక్తి కలుగుతుంది.' ' అనేక జన్మల నుండి ప్రాపంచిక సంబంధంతో సంపాదించిన పాపాలు నశించనంతవరకు జీవుని బుద్ధి పరమాత్మ వైపుకి తిరుగదు.' 'వేలసంవత్సరాలనుండి చేసిన జ్ఞానసాధనలు తపస్సమాధుల ద్వారా సంపాదింపబడిన పుణ్యంచేత పాపాలు నశించిన వారికే కృష్ణపరమాత్మ యందు నిశ్చల భక్తి కలుగుతుంది.' 'పాపకర్మల సంస్కారమే ఆత్యంతిక ముక్తికి విరోధి. అందువలన జననమరణ రూప సంసారానికి భయపడే జీవుడు ఆ పాపపుంజాన్ని నశింపజేసే దానికి ప్రయత్నించాలి.' 'పెద్ద పెద్ద సువర్ణాది దానాలు, పవిత్ర పుణ్య నదుల్లో తీర్థస్నానాలు, శాస్త్రానుకూల శారీరక మహాకష్టాలను సహించడం వీటన్నింటివలన పాపాలు శాంతిస్తాయి.' 'దేవతారాధన, వేదాలు, సచ్ఛాస్త్రాల శ్రవణం చేసినందున పవిత్ర తీర్థస్థానాలను దర్శించినందున, సద్గురు సేవ ద్వారా పాపబంధం శమిస్తుంది.'

యాజ్ఞవల్క్య మహర్షి గూడ జ్ఞానానికి చిత్తశుద్ధి అవశ్యకత, దానికి కావల్సిన సాధనను చెప్పుచున్నాడు. 'చిత్తశుద్ధి జ్ఞానోత్పత్తికి కారణమైనందున సాధకుడు మోక్షం కొరకు విశేషంగా చిత్తశుద్ధినే సాధించాలి' మాలిన్యం

గలిగిన అద్దంలో తన రూపాన్ని చూడలేనట్లు అంతఃకరణం వాసనా రహితం కానివారు ఆత్మజ్ఞానం పొందేదానికి అర్హులు కారు. 'ప్రస్తుతం చిత్తశుద్ధికి సాధనలు చెప్పుచున్నారు. 'గురుసేవ, వేదశాస్త్రార్థతాత్పర్య విచారణ, సత్కర్మానుష్ఠానం, సత్పురుషుల సాంగత్యం, సత్యవచనం, స్త్రీల దర్శన, స్పర్శన, సాంగత్య, రహస్య వార్తాలాపాదుల వర్జించుట, సమస్త ప్రాణుల యందు ఆత్మభావన,అపరిగ్రహం, కాషాయ వస్త్రధారణ, ఇన్ద్రియ నిగ్రహం, నిద్రాల సత్వాలను జయించుట, దేహతత్త్వవిచారణ, విషయ ప్రవృత్తియందు దోషదర్శనం,రజోగుణ, తమోగుణ నివృత్తిద్వారా సత్వగుణాభివృద్ధి చేసుకోవడం, ఏలాంటి కోరికలను కోరకుండుట, మనోనిగ్రహం, ఈలాంటి సాధనల ద్వారా అంతఃకరణ శుద్ధిని బొందిన సాధకుడు మోక్షాన్ని బొంద గలుగుతాడు'. 'వేదాలు, పురాణాలు, జ్ఞానాన్నిచ్చే ఉపనిషత్తులు, శ్లోకాలు, సూత్రాలు, భాష్యాలు ఇవి కాకుండ ఇంకేమైనా శాస్త్రాలుంటే, వాటి పారాయణ, యజ్ఞానుష్ఠానం, బ్రహ్మచర్యం, తపస్సు, ఇన్ద్రియనిగ్రహం, శ్రద్ధా, ఉపవాసాదులు, నిరాశ (ఏ వస్తువును కోరకుండుట) ఇవన్నీ చిత్తశుద్ధికి సాధనలు. అథర్వవేదీయ ఉపనిషత్తు గూడ చిత్తశుద్ధి ఆత్మజ్ఞానానికి కారణమని చెప్పింది. అది 'అనేక వేల జన్మల తరువాత పాపక్షయం అయినందున సాధన ద్వారా జనన మరణ సంసారాన్ని నశింపజేసే జ్ఞానరూప మహత్తర సాధనను సాధిస్తాడు.' 'చిత్తంలోని దోషాలు నశించి చిత్తం శుద్ధం నిర్మల మయినవాడు సమస్త భూతాలను అనగా సమస్త సృష్టిని ఆత్మస్వరూపంగానే భావిస్తాడు.' **బృహదారణ్యక ఉపనిషత్తులో** గూడ 'ఈ ఆత్మ తత్త్వాన్ని సాధకులైన వారు వేదపారాయణ, యజ్ఞ, దాన, తపస్సు, ఉపవాసాదుల ద్వారా తెల్సుకోవాలని అనుకుంటారు కాని వీటన్నింటిని శ్రుతి జిజ్ఞాస లేదా చిత్తశుద్ధికి కారణాలని సూచిస్తుంది. **(సశేషం)**

ప్రయాణము

- శ్రీ సర్వాత్మానందగిరి స్వాములవారు

ప్రయాణము అంటే ఒకచోటు నుండి మరొకచోటుకు వెళ్ళడము. ఐతే ఒక ఊరి నుండి మరోక ఊరికో, లేదా నగరానికో, లేదా దేశానికో వెళ్ళడమన్నదే ప్రయాణము అని ప్రసిద్ధంగా వాడుకలో వున్నది. అధ్యాత్మికంగా జీవి ఒక దేహము లేక ఉపాధి లేక శరీరము నుండి మరొక దేహములోకి వెళ్ళడము గూడా ప్రయాణము శబ్దము చేత చెప్పబడుతున్నది.

"ప్రయాణ కాలేఽపి చ మాంతే విదుర్యుక్త చేతసః" భగవద్గీత 7-30

"ప్రయాణ కాలే మనసా ఽచలేన భక్త్యాయుక్తో " భగవద్గీత 8-10

బ్రహ్మాండములోని ఆబ్రహ్మస్తంబ పర్యంతము 84 లక్షల రకాలైన చరాచరప్రాణి ఉపాధులతో కూడి వున్నదని శాస్త్రాలు చెబుతున్నాయి. ఒక్కొక్క విధమైన ఉపాధి రూపంలో ఒకేజీవియైనా లేక అనేక జీవులైనా ఉండవచ్చును. బ్రహ్మాండములో చతుర్ముఖ బ్రహ్మదేవుడి ఉపాధి ఒక్కటే వున్నది.

దేవతల ఉపాధులు కొన్ని, వారికన్నా మానవోపాధులు అనేకరెట్లు ఎక్కువ. వారికన్నా ఎక్కువ సంఖ్యలో తిర్యక్కులు (పశు పక్ష్యాదులు), వాటికన్నా చీమలు, చెదలు, ఇతర సూక్ష్మ జీవోపాధులు కోట్ల కొద్ది వున్నాయి. ప్రతిఒక్క ఉపాధి ఒక జీవికి కార్యకలాప స్థానమూ, ప్రయాణ సాధనము కూడ. అదేవిధంగా స్థావరాత్మకమైన వృక్షాలు, పర్వతాలు, గిరులు కూడా జీవులకు నివాస స్థానాలే.

జీవులంటే ఎవరు? ఇన్నిరకాల శరీరాలతోఎందుకు వుంటున్నారు? శరీరములో వుండి దాన్ని చైతన్యవంతంగా చేసే సూక్ష్మ శరీర సమేతమైన ప్రత్యగాత్మకే జీవి అని పేరు. కర్మేంద్రియ జ్ఞానేంద్రియ ప్రాణతన్మాత్రల

సమూహానికి అధిష్ఠానమైన అంతఃకరణము సూక్ష్మ శరీరమని చెప్పబడింది. నేను అని ప్రవర్తించే అంతఃకరణములోని అహంకారము ప్రాపంచిక విషయ సుఖాభిలాష చేత శరీరము ద్వారా నానావిధ పుణ్యపాపమిశ్రమ కర్మలను చేస్తుంటుంది. ఆయా కర్మల ఫలానుభవాని కోసము దేవమానవ తిర్యక్ స్థావరాత్మకమైన ఉపాధులలో తిరుగుతుంటుంది.

అన్ని రకాలైన శరీరాలు ఎందుకు? - శరీరాలన్నీ పరిమిత కాలము మాత్రమే నిలబడి తరువాత నశించిపోతాయి. కర్మఫలాలేమో నానా విధాలైనవి ఇంకా అసంఖ్యాకము. కాబట్టి వాటి అనుభవానికి తప్పని సరిగా అనేకమైన శరీరాలు అవసరమౌతాయి. ఈ ఉపాధులన్నింటిలో ఒక్క మానవ శరీరము మాత్రమే కర్మాచరణకు అధికారము కలది, ఇతరమైనవి కేవలము కర్మఫల భోగానికే కల్పించబడినాయి. అందుచేత కర్మ ఫలానుభవానికై జీవి ఒక శరీరాన్ని విడిచి మరొక శరీరములోకి వెళ్ళడము కూడా ప్రయాణము అని చెప్పబడింది. శరీరము అనగానే మానవశరీరము అనే అర్థము కాదు. జరాయుజ, అండజ, ఉద్భిజ స్వేదజాలు అన్నీ గూడ శరీరాలే. జరాయుజాలంటే గర్భమునుండి పుట్టే మనిషి, జంతువులు. అండజాలంటే గ్రుడ్ల నుండి పుట్టే పక్షి, సరీసృప, క్రిమికీటకాలు. ఉద్భిజాలంటే భూమినుండి పుట్టే చెట్లు, తీగెలు, పొదలు ఇత్యాదులు. స్వేదజాలంటే చెమటనుండి పుట్టే పేలు మొదలైనవి.

అజ్ఞానియైన జీవియొక్క ప్రయాణము వింతైనది. అది ఒకప్పుడు శరీర సహితంగాను మరొకప్పుడు శరీర రహితంగానూ సాగుతుంటుంది. అంతేగాక ఆ ప్రయాణానికి ఒక అంతు, విశ్రాంతి అన్నవి వుండవు. ఒక వలయము అంటే గుండ్రటి చేతికంకణము మీద నడుస్తున్న చీమ ప్రయాణానికి మొదలు చివర అన్నవి వుండవు గదా. అదేవిధంగా మానవ జన్మ నుండి మొదలైన (ఎన్నడో) అనేక ఉపాధులతో గడిపి తిరిగి మానవ జన్మను పొందటమనేది ఒకచక్రం లాగా మళ్ళీ మళ్ళీ సాగుతుంటుంది. అందుకే దీనికి సంసార చక్రము అని పేరు.

సంసార చక్రంలో ప్రయాణము తీవ్రమైన యాతనామయమే అని మన చుట్టూ గల అనేక జీవులను పరిశీలిస్తే అవగతమౌతుంది. మానవ జన్మలో కొంత వెసులుబాటు కలిగివున్నా పశుపక్ష్యాది విషయంలోనైతే చాలా దయనీయ పరిస్థితిగా వుంటుంది. ఉదయం లేచినది మొదలు ఆకలి బాధను తీర్చుకోడానికి ఆహార జలాల కోసము అలిసిపోతూ వేటను సాగించాలి. దొరికిన ఆహారాన్ని తినేటప్పుడు గూడా ఇతర జంతువులకు తను ఆహారము గాకుండా ప్రతిక్షణము జాగ్రత్తగా వుండి తనను రక్షించుకోవాలి. వర్షాకాలము, ప్రకృతి వైపరీత్య సమయాలలోనైతే బయట తిరగలేక పస్తుండాల్సి వస్తుంది. శరీర బాధలను భరించాలే తప్ప పరుల సహాయము లభించదు. సంతాన పోషణ రక్షణలకు ఎంతో కష్టపడాలి. రాత్రి విశ్రాంతికి గూడా ప్రమాదరహితమైన స్థలాన్ని వెతుక్కున్నా కంటినిండా నిద్రపోవడానికి అవకాశముండదు.

ఇక మానవజన్మ ఏమో అంతులేని అన్నిరకాల ప్రయాణ యాతనలకు స్వస్తిని చెప్పి శాశ్వతానందస్థితిని సంపాదిచుకునే అవకాశం గల మహోత్తమమైనది. మానవజన్మ రెండు విధాలైన ప్రయాణాలతో కూడుకుని వుంది. మొదటిది చిన్నదైన జీవన ప్రయాణము, రెండవది పెద్దదైన మరణానంతర ప్రయాణము. సంపన్నులు తప్ప జీవనాధారాన్ని సంపాదించుకొనడానికి కనీసము ఇరవై ఏళ్ళైనా కృషి చెయ్యాలి సామాన్యులు. ఇది జీవన ప్రయాణములో తొలిమెట్టు. ఆ తరువాత వివాహము, సంతానము, కర్తవ్యాలు, బాధ్యతల నిర్వహణ, మనోరంజన కార్యకలాపము ఇత్యాదులతో జీవన ప్రయాణము కాలం తెలీకుండానే సాగిపోతుంటుంది. ఈ ప్రయాణంలో భార్య భర్త కుమారులు, కుమార్తెలు ఇతర బంధువులు ఇత్యాది తోటి ప్రయాణికుల వంటి వారి కలయికలు, ఎడబాట్లు కలుగుతూ సుఖదుఃఖానుభవాలు ఎదురుపడతాయి. అంతేగాక మరణానంతరం చేయవలసిన ప్రయాణానికి ఏర్పాటును చేసుకోనట్లైతే ఆ సమయంలో జీవి తీవ్రమైన వేదనను అనుభవించాల్సి వుంటుంది. ఇక దానికి పాపాచరణ గూడ తోడైతే ఘోరమైన నరకయాతనలను కూడా అనుభవించాలి. ఆ తరువాత మానవేతర యోనులను పొంది పూర్వము చేసిన ప్రయాణాలనే మళ్ళీ చేయవలసి వుంటుంది. దీన్నే 'పునరపి జననం పునరపి మరణం...' అని శ్రీశంకరభగవత్పాదులు తమ "భజగోవిందం" మంజరీలో బోధించారు.

అందుచేత వివేకవంతులు పరమ గమ్యమైన స్థానాన్ని లక్ష్యంగా పెట్టుకుని జీవన ప్రయాణాన్ని సాగిస్తారు. గమ్యము లేని ప్రయాణానికి అర్థము లేదు గదా! పరమ గమ్యము అంటే జీవియొక్క యథార్థ స్వరూపమైన పరమాత్మ స్థితి. ఈ స్థితిని పొందడానికి చేసే ప్రయత్నానికి యోగాభ్యాస మని పేరు.

"నిర్మానమోహాః జిత సంగదోషాః అధ్యాత్మ నిత్యాః వినివృత్త కామాః

ద్వంద్వై ర్విముక్తా స్సుఖదుఃఖ సంజ్ఞైః గచ్ఛంత్యమూఢాః పదమవ్యయంతత్"

అని యోగాభ్యాసాన్ని ఒక్క శ్లోకంలో క్లుప్తంగా తెలిపారు భగవానుడు శ్రీ మద్భగవద్గీత 15వ అధ్యాయంలో. తా॥ శరీరాభిమానాన్నీ, మోహాన్నీ వదిలినవారు, దేహాది సంబంధమైన వాటి మీద మమకారాన్ని వదిలినవారు. సర్వుల స్వరూపమైన అత్మనే నిత్యమైన దాన్నిగా తెలుసుకుని సకల కోరికలను వదిలిపెట్టి సుఖదుఃఖాలనే వాటి నుండి బయటపడి అవివేకులు కానివారు ఆ పరమపదాన్ని పొందుతారు.

క్రమం తప్పక జరిపే భగవన్నామ, గుణసంకీర్తనము, భగవద్గీత భాగవతాదుల అధ్యయనము, విచారణ, జ్ఞానుల సాంగత్యము ఇత్యాదుల చేత మనిషి అంటే జీవి మెల్లమెల్లగా ప్రయాణంలో ప్రమాదాలను కలిగించే దుర్గుణాలను వదిలిపెట్టి తత్త్వజ్ఞానాన్నీ, అనుభవాన్నీ ఈ దేహముండగానే పొందుతుంది. మళ్ళీ ప్రయాణములన్నింటికీ స్వస్తిని చెప్పే యోగాభ్యాసమనే ప్రయాణాన్ని చేసి అందరూ పరమాత్మ స్థితి అనే గమ్యాన్ని చేరుకొందురు గాక. **ఓం తత్ సత్.**

రమణీయ రామాయణం

– డా ॥ సముద్రాల లక్ష్మణయ్య, (తిరుపతి)

యావత్ స్థాస్యన్తి గిరయస్సరితశ్చ మహీతలే ।

తావద్రామాయణ కథా లోకేషు ప్రచరిష్యతి ॥

పర్వతాలూ, నదులూ ఈ భూతలంలో ఉన్నంతకాలం రామాయణ కథ లోకాలలో ప్రచారంలో వుంటుంది అని భావం.

వేదవాఙ్మయం తరువాత లౌకిక వాఙ్మయంలో ఆవిర్భవించిన మొట్టమొదటి రచన రామాయణమే. అందుకే దానిని 'ఆదికావ్యమన్నారు. రామాయణ కర్త వాల్మీకి మహర్షి, యోగదృష్టితో కరతలామలకంగా రాముని చరిత్రను సమగ్రంగా దర్శించి ఆయన రామాయణం రచించాడు. ఆ మహర్షి నుండి వేదమే రామాయణంగా అవతరించిందని ఈ క్రింది శ్లోకం వల్ల తెలుస్తున్నది.

వేదవేద్యే పరేపుంసి జాతే దశరథాత్మజే ।

వేదః ప్రాచేతసా దాసీత్సాక్షా ద్రామాయణాత్మనా ॥

'వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః' అని గీతలో చెప్పినట్లు వేదములచేత తెలియదగినవాడు పరమాత్మ. ఆయన ధర్మస్థాపనకై పలు అవతారాలు ధరించాడు. త్రేతాయుగంలో ఆ దేవుడు దశరథుని కుమారుడుగా అవతరించాడు. అప్పుడు వాల్మీకి నుండి వేదమే రామాయణంగా రూపొందింది.

ఒక గ్రంథం లోకంలో గొప్ప ప్రశస్తి పొందాలంటే ఆ గ్రంథంలో వర్ణింపబడే నాయకుడు సకల సద్గుణ సంపన్నుడై వుండాలి. రామాయణంలో నాయకుడు శ్రీరాముడు. ఆయన సుగుణాభిరాముడు. గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యసంధుడు, దృఢవ్రతుడు, చరిత్రవంతుడు, సర్వభూత హితుడు, విద్వాంసుడు, సమర్థుడు, ప్రియదర్శనుడు, ఆత్మవంతుడు, కోపాన్ని జయించినవాడు, కాంతిమంతుడు, అసూయారహితుడు, ఆయనకు రోషం వస్తే దేవతలు గూడా భయపడతారు. అన్నీ షోడశసంఖ్యాకాలైన ఉత్తమ గుణాలు రామునిలో వున్నాయని రామాయణం చెబుతున్నది.

అట్టి గుణాలు కల రాముడే కథానాయకుడుగా రామాయణం రూపొందింది. అందువల్లనే రాముడు, రామాయణం, వాల్మీకి – నేటికీ మనకు స్మరణీయులుగా ఉన్నారు.

రామకథ వివిధ భాషలలో గద్య కావ్యాలుగా, పద్యకృతులుగా, చంపూ ప్రబంధాలుగా, రూపకాలుగా వివిధరూపాలతో అవతరించింది. నేటికీ దాని ప్రశస్తి ఏమాత్రం కుంటుపడలేదు. చలనచిత్రాలు వచ్చిన తరువాత రామచరిత్రకు అత్యంతాధిక వ్యాప్తి కల్గిందని చెప్పవచ్చు.

ఎందుకీవిధంగా పాడినపాటే పాడినట్లు రామకథనే కీర్తిస్తున్నారు అని ఒక కవిని ప్రశ్నిస్తే ఆయన ఈ క్రిందివిధంగా సమాధానం చెప్పాడు.

యది క్షుణ్ణం పూర్వైరితి జహతి రామస్య చరితం

గుణై రేతావద్భిః జయతి పునరన్యో జగతికః

రామకథను మాటిమాటికీ చెప్పనేల? అని వదిలివేస్తే (మురారి) శ్రీరాముని వంటి గుణవంతుడు మరొకడుంటే చెప్పండి! అప్పుడు రాముణ్ణి విడిచి మీరు చెప్పిన వాణ్ణి గురించే కావ్యరచన కావిస్తాము" అని భావం.

రామాయణాన్ని "చతుర్వింశతి సాహస్రీ సంహితా" అని అంటారు. అంటే గాయత్రీ మంత్రంలో 24 అక్షరాలున్నట్లే ఇందులో 24 వేల శ్లోకాలున్నాయి. రచన సరళ సుందరమైన లౌకిక సంస్కృతంలో కొనసాగింది.

రామాయణ రచనా కాల నిర్ణయంలో పరిశోధకులు భిన్న భిన్నాభిప్రాయాలు కల్గి వున్నారు. పలు ప్రమాణాలననుసరించి బుద్ధునికి పూర్వమే అనగా క్రీస్తుకు పూర్వం 500 సంవత్సరాలకు మునుపే రామాయణం రచింపబడిందని ప్రముఖ పరిశోధకులు అభిప్రాయ పడుతున్నారు.

రామాయణంలో ఎక్కడా సుదీర్ఘ సమాసాలు వాడబడలేదు. వ్యస్త పదాలతోనే వివక్షితమైన అర్థం చెప్పడమయింది. రాముని స్వభావాన్నీ, శిక్షకత్వాన్నీ వివరించే ఈ క్రింది శ్లోకాన్ని గమనించండి.

నాస్య క్రోధః ప్రసాదోవా నిరర్థోఽస్తి కదాచన ।

హన్త్యేష నియమాద్వధ్యాక్ అవధ్యేషు న కుప్యతి ॥ (2-2-46)

ఇలా అలతి అలతి పదాలతో అల్లిన అనుష్టుప్ శ్లోకాలు పాఠకులకు పునః పునః పఠించడానికి తగిన ప్రేరణనిస్తాయి.

కావ్యరచనలో వర్ణన చాలా కీలకమైనది. వర్ణన పుట్టేంత వరకూ కవిత్వం పుట్టలేదని అలంకార శాస్త్రజ్ఞుల మాట. కావ్యంలో అష్టాదశ వర్ణనలుండాలంటారు. రామాయణం వివిధ వర్ణనలకు నిలయం. నగరాలు, ఋతువులు, యుద్ధాలు, అడవులు, ఇత్యాదిగా వివిధ దృశ్యాలు అతిమనోహరంగా ఈ ఆదికావ్యంలో నిబంధింపబడి వున్నాయి. అనంతర కవులకు ఈ రామాయణమే కావ్య నిర్మాణాలకు ఆదర్శమయింది. అందుకే భోజుడు వాల్మీకిని "మధుమయ ఫణితీనాం మార్గదర్శీ మహర్షిః అని ప్రశంసించాడు.

కలికులతిలకుడుగా ప్రసిద్ధుడైన కాళిదాసు తన రఘువంశాది రచనలలో వాల్మీకినే అనుసరించాడు. ఆయన చెప్పిన మాట ఇది-

అథవాకృతవాగ్ద్వారే వంశేఽస్మిన్ పూర్వ సూరిభిః ।

మణౌ వజ్ర సముత్కీర్ణే సూత్రస్యే వాస్తి మే గతిః ॥

"వజ్రపు సూదితో బెజ్జం వేసిన మణిలో దూరే దారానికి లాగా పూర్వకవులు తీర్చిన వాగ్రూపమైన ద్వారం కల ఈ వంశంలో నాకూ ప్రవేశమున్నది" అని తాత్పర్యం. ఇక్కడ కాళిదాసుచే స్మరింపబడిన పూర్వ సూరులలో అగ్రగణ్యుడు వాల్మీకియే.

వాల్మీకి కావించే వర్ణన అనితరసాధ్యం. వసంతాన్ని వర్ణిస్తూ ఆయన రాముని నోట ఇలా పలికిస్తాడు.

హిమాంతే పశ్యసౌమిత్రే! వృక్షాణాం పుష్ప సంభవమ్ ।

పుష్పమాసేహి తరవః సంఘార్షదివ పుష్పితాః ॥ (4-1-91)

"లక్ష్మణా! హేమంతం చివర వసంతోదయం కాగానే చెట్లు ఎలా పుష్పించాయో చూడు. ఈ పుష్పమాసంలో వృక్షాలు ఒకటితో ఒకటి పోటీపడి పూచినట్లున్నాయి.

"పుష్పర్తువులో ఏ చెట్టు ముందు పూచిందో, ఏది వెనుక పూచిందో గ్రహించడానికి వీలుగానట్లుగా చెట్లన్నీ పరస్పరం పోటీపడి పూచాయి" అని భావం.

ఈ భావాన్నే దృష్టిలో వుంచుకొని నన్నెచోడుడు వసంతాన్ని వర్ణించిన తీరు ఎలా వున్నదో చూడండి!

పొన్నలు పూచె, పొన్నలొగి బూవకముందర పూచె గోగులా
పొన్నలు కొండగోగులును బూవకముందర బూచె బూరువుల్,
పొన్నలు కొండగోగులును బూరువులు న్నొగి బూవకుండగా
మున్న వనంబునం గలయ మోదుగు లొప్పుగ బూచెనామనిన్

(నన్నె చోడుని కుమార సంభవం - 4-91) ఇలా వాల్మీకి తదనంతర కవుల కెందరకో మార్గదర్శకుడై రాణించాడు. కవులు తమ పూర్వ కవులను స్మరించునప్పుడు రామాయణ కర్తయైన వాల్మీకినే మొదట స్మరిస్తారు.

భక్తి పరిమళం

- ఆచార్య కె. సర్వోత్తమరావు, (తిరుపతి)

'నవ' శబ్దం

హైందవ సంప్రదాయంలో తొమ్మిదవ సంఖ్యకు అత్యంత ప్రాముఖ్య ముంది. జ్యోతిష శాస్త్రం ప్రకారం మన పుట్టుక 9 గ్రహాలు, 12 రాశులపై ఆధారపడి వుంది. ఈ రెండింటిని గుణిస్తే - 9×12=108 అవుతుంది. మరల 1+0+8 అని కూడితే 'తొమ్మిదే'. ఆలాగే జ్యోతిషంలో మానవ జీవితం మీద ప్రభావం చూపే 27 నక్షత్రాల ప్రస్తావనలున్నాయి. పైన గణించిన ప్రకారం 2+7 కూడితే 9 అవుతుంది. ప్రతి నక్షత్రానికి 4 పాదాలు. 27 నక్షత్రాలకు నాల్గు పాదాలు. వీటిని గుణిస్తే 108. మరల కూడితే 9.

రామాయణ భారతాలను ఇతిహాసాలనడం సంప్రదాయం. భారత కథ ద్వాపర యుగం నాటిది. ఈ భారతాన్ని రచించినవాడు - వ్యాసుడు. తాను వ్రాస్తున్న వృత్తాంతాన్ని వ్యాసుడు 18 పర్వాలుగా విభజించాడు. మొదటిది ఆదిపర్వం. చివరిది స్వర్గారోహణ పర్వం. ద్వాపరయుగంలో కనీవినని రీతిలో సాగిన యుద్ధం కురుక్షేత్ర సంగ్రామం. ఈ సంగ్రామంలో 11 అక్షౌహిణుల కౌరవుల సైన్యం, 7 అక్షౌహిణుల పాండవుల సైన్యం తలపడింది. ఈ రెంటిని కూడితే వెరసి 18 అక్షౌహిణులు. మరల 1+8 అని కూడితే 9 మిగులుతుంది. భగవద్గీతలో అధ్యాయాలు 18. ధర్మరాజు పాలన చేసిన సంవత్సరాలు 36 (3+6=9)

దేవాలయాలలో అర్చకులు 'అష్టోత్తరం' చెబుతుంటారు. అష్టోత్తరశత నామావళి అంటే 108 నామావళి. ఈ అంకెలను కూడితే 9. అంతేగాక

దేవాలయాలను దర్శించేవారు 9 లేక 27 లేక 108 ప్రదక్షిణలు చేయడం ఒక సంప్రదాయం. బౌద్ధ జైన దేవాలయాలలో నూతనసంవత్సర ఆరంభంలో 108 జేజే గంటలు కొడతారట.

తొమ్మిదవసంఖ్యకు అక్షయసంఖ్య అని పేరు. క్షయం కానిది అక్షయం. తొమ్మిదవ ఎక్కాలు గణిస్తే వచ్చే అంకెలను కూడితే మరల '9' మిగులుతుంది. వీటినన్నిటిని దృష్టిలో పెట్టుకొని భారతీయులు ఇతర శాస్త్రాలలోను తొమ్మిదింటికి ప్రాధాన్యమిచ్చారు.

ఖగోళశాస్త్రంలో నవగ్రహాలు, వ్యావసాయిక క్షేత్రంలో నవధాన్యాలు, భౌగోళిక శాస్త్రంలో నవద్వీపాలు, వేదాంతంలో నవద్వారాలు, సంగీత శాస్త్రంలో నవావరణ కీర్తనలు, అలంకార శాస్త్రంలో 'నవరసాలు' చెప్పారు. అలాగే తిథులలో శ్రీరామనవమి, మహర్నవమిలాంటివి ఉన్నాయి. ఈ కోవలోనే 'నవవిధ' భక్తిరీతులు. ఈ గణనం శ్రీమద్భాగవతంలో మొదట కనిపిస్తుంది. పోతన కూడా ఈ మార్గంలోనే 'తను హృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్' పద్యంలో తొమ్మిది భక్తివిభేదాలను చెప్పాడు. నవశబ్దానికి తొమ్మిది అనే గణన మాత్రం కాకుండా 'నవ్యత్వం' అనే అర్థ విశేషముంది.

భక్తి పుట్టుక : భక్తి భావన ఎపుడు పుట్టిందనడం కుతూహలం కలిగించే ప్రశ్న. జీవపరిణామ శాస్త్రాన్ని పరిశీలిస్తే 84 లక్షల జీవరాసులలో మానవుడు సర్వోన్నతుడు. ఆది మానవుడు ప్రకృతితో మమేకంగా పెరిగినవాడు. ప్రకృతిని చూచి ఎన్నో అంశాలను నేర్చుకొన్నాడు. గుంపులు గుంపులుగా తిరిగే జింకలను, ఏనుగులను చూచి కలిసి వుండాలను కొన్నాడు. జంతువులకు తన సంతానం మీదున్న వాత్సల్యాన్ని చూచి కుటుంబ జీవితం అవసరమనుకున్నాడు. ప్రకృతిలో తాను దర్శించిన

సూర్యోదయ అస్తమయాలు, ఋతువుల మార్పులు, భౌగోళికంగా లోయలు, కొండలు, నదీనదాలు చూచి విస్తుపోయాడు. ఉరుములు, మెఋపులు. పిడుగులకు చలించిపోయాడు. ఒక వైపు వింత ప్రకృతిని చూడడంలో ఆనందం, మరోవైపు భయం దాగుడుమూతలాడుతుంటే క్రమంగా తన కంటె మించిన ఒక శక్తి ఉందని గ్రహించాడు. తన జీవనవిధానం సాఫీగా నడువడానికి సహకరించే నదులు, వనాలు, ఋతువుల పరివర్తనం చూచి 'ప్రకృతే దేవుడని' భావించి ఆరాధించాడు. కాలక్రమంలో మానవుడు వ్యవసాయ వృత్తిలో స్థిరపడ్డాక నాగరికత నేర్చుకొన్నాడు. అందుకే ప్రసిద్ధకవి సి॥నా॥రె గారు 'అగ్రికల్చర్ వచ్చాక కల్చర్ మొదలయింద'ని చమత్కరించారు. ప్రకృతి ఆరాధాన 'మతంగా పరిణమించింది. ఆ మత సిద్ధాంతాలలో నమ్మకాలలో మార్పులు వచ్చాయి. ఇతర దేశాలలో రోజువారి జీవితాలలో మత విశ్వాసాలకు ప్రాధాన్యం తక్కువ. కాని భారతదేశ సామాజిక జీవితంలో ఎన్నో మార్పులు వచ్చినా ఈ విశ్వాసాలు, సంప్రదాయాలు, ఆచారాలు సజీవంగా నిలిచి వున్నాయి. ఇందుకు ప్రధాన కారణం భారతీయులకున్న ఆధ్యాత్మిక చింతన భౌతిక జీవితమే జీవితం కాదనే దృఢమయిన భావన.

ఆంధ్రవాఙ్మయంలో ఆముక్తమాల్యద అనే ప్రౌఢప్రబంధముంది. ఈ గ్రంథాన్ని శ్రీకృష్ణదేవరాయలు రచించాడు. ఈ ప్రబంధంలో రాజు ఒక వేసవి రాత్రివేళ భోగిని ఇంటికి వెళుతున్నాడు. దారిలో ఒక అరుగుపై పడుకొన్న ఒక పరదేశి -

వర్షార్థమష్టౌ ప్రయతేత మాసాన్ నిశార్థమర్థం దివసే యతేత

వార్థక్య హేతో ర్వయసా నవేన పరత్ర హేతో రిహ జన్మనాచ

- అనే శ్లోకం చదువుతున్నాడు.

ఈ శ్లోక భావం - మానవుడు వర్షాకాలానికి అవసరమయిన సామగ్రిని కడమ ఎనిమిది నెలలో సమకూర్చుకోవాలి. అలాగే రాత్రికి వలసిన సామగ్రిని పగటనే తెచ్చి భద్రపరచుకోవాలి. ముదిమిలో ఏవి అవసరమో యౌవనంలోనే ఆలోచించి నేర్చుకోవాలి. అలాగే పరలోక సుఖానికి సాధక మయిన వాటిని ఇహలోకంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఈ శ్లోక భావం అవగతం చేసుకొన్న రాజు ఏమిటీ రాజభోగాలు? ఏమిటీ వైభవాలు? ఏమిటీ ఈ తాపత్రయాలు? నీటి బుడగలాంటి శరరీమే సత్యమా? పురుషార్థాలలో చివరిదయిన మోక్షం గురించి ఆలోచించక జీవితం వ్యర్థం చేసుకొన్నాను కదా! అని వెనక్కి తిరిగాడు. మరుసటి రోజు సభ ఏర్పాటు చేశాడు. పరతత్త్వ చింతన అతనిలో అంకురించింది. ఈ చింతన భారతీయుల తరతరాల చింతన. పురుషార్థ చింతన, మోక్షమనే గమ్యాన్ని చేరడానికి పరువులెత్తే నదీ ప్రవాహాలలాంటి చింతన.

భక్తి చింతన : యుగాలబట్టి మానవుల ఆలోచనలలో కొన్ని మార్పులు చోటు చేసుకొంటాయి. త్రేతాద్వాపరయుగాలలో యాగాలకు ప్రాధాన్యం-యోగమార్గం వైపు పరువులు. కాని ఇవి రెండూ కలియుగానికి సరిపోవు. కారణం కలియుగంవారు అలసులు. మందబుద్ధులు. క్షణక్షణం దారి తప్పుతుంటారు. ఈ దారి తప్పడం భౌతిక జీవితంలో కూడా సహజం. ఈ దృష్టితో భౌతిక జీవితం, పారలౌకిక జీవనం సాఫీగా సాగడానికి పెద్దలు సూచించినమార్గం భక్తిమార్గం. ఈ మార్గం వేద, ఉపనిషత్, పురాణ, ఇతిహాస శాస్త్రాదులలో ఉన్నదే. కలియుగంలో ఈ 'మార్గం' సామాన్యుల పయనానికి అనుకూలమయింది. సర్వజన శ్రేయస్కరమయింది. సులభోపాయమయినది. ఈ మార్గలో అందరూ పయనించవచ్చు. ఆంక్షలు

అసలు లేవు. స్త్రీ పురుష విభేదం లేదు. ఉచ్చనీచాలు లేవు. జాతిమత విభేదాలు లేవు. పేద ధనిక వర్గ తారతమ్యాలు లేవు. చిన్న పెద్ద అనే వ్యత్యాసాలు లేవు. వారివారి సంస్కారం బట్టి ఎక్కడయినా నిలవవచ్చు. విశ్రాంతి తీసుకొని మరల పయనించవచ్చు. ఆ మార్గాలను లాక్షణికంగా చెప్పినవారు సనకసనందన సనత్కుమార సనత్సుజాతులు. వేదవిభాగకర్త, 18 పురాణాలు, భారతేతిహాస గ్రంథకర్త వ్యాసమహర్షి, పరజ్ఞాన పరాభక్తికి ప్రతిరూపం శుకమహర్షి, ధార్మిక సాహిత్యకారులలో ఒకరయిన శాండిల్యుడు, సంహితా కారుడయిన గర్గుడు, భక్త్యాచార్యులలో విష్ణువు, భగవద్భక్తులయిన కౌండిన్య, శేషనామాంకితులు. ఇలా ఎందరో అయినా వీరిలో 'నారదమహర్షి' ఆబాల గోపాలానికి తెలిసినవాడు. ఇతని ప్రామాణిక రచన 'నారదభక్తి సూత్రాలు'. ఈ గ్రంథానికి అత్యంత ప్రాచుర్యం కలగడానికి చాల కారణాలున్నాయి. అరణ్యంలో ఒకచోట కూర్చొని వ్రాసిన గ్రంథం కాదు. ముక్కోటి దేవతల దర్శనం సులభంగా చేసుకోగలవాడు, సమస్త లోకాలలోను పరిభ్రమించినవాడు, ఆర్ష వాఙ్మయాన్ని ఆపోశన పట్టినవాడు, చరాచర జీవసృష్టి గమనాదులను వీక్షించినవాడు, అన్నిటీకంటె అనుభవజ్ఞుడుగా లోకహితైకపరుడుగా ఇతరులు బాగుపడాలని తపించినవాడు నారదుడు కావడమే కారణం.

భక్తి నిర్వచనాలు : వస్తువు ఒకటయినా దర్శించే వారిని ఆ వస్తువు ఎలాగుందని అడిగితే రకరకాలుగా చెబుతారు. అవన్నీ తప్పు కావు. అనుభవజ్ఞానంలోని వ్యత్యాసమే ఇందుకు కారణం. ఇదే మోస్తరు భక్తి నిర్వచనాలలో తేడాలు కనిపిస్తాయి గాని మూలరూపం ఒకటే.

భగవంతుని పట్ల పరమ ప్రేమయే భక్తి అని శాండిల్యుడు, భగవంతుని మహిమానుభూతి వలన కలిగే ప్రీతి భక్తి అని స్వప్నేశ్వరుడు,

భగవంతుని పూజించడం మొదలగువానిపట్ల అనురాగం - భక్తి అని పారాశర్యమతం. భగవంతుని కథాశ్రవణమే భక్తి అని గర్గుడు, భగవద్దర్శనమే పరభక్తి అని, పరజ్ఞాన సంగమమని యామూనాచార్యులు, స్వస్వరూపానుసంధానమే భక్తి అని శంకరులు, కల్యాణ గుణాత్మకమయిన బహుధా విశిష్టమయిన ఆటంకాల చేత కట్టుపడని నిరంతర ప్రేమ ప్రవాహం భక్తి అని రామానుజులు, మాహాత్మ్య జ్ఞానపూర్వకమై అన్నిటికంటె గొప్పదయి మిక్కిలి బలమయిన స్నేహం భక్తి అని మధ్వాచార్యులు.

భక్తిని లాక్షణికంగా కాకుండా ఔపమ్యాలతో చెప్పిన వారెందరో, ఈ విధానం సామాన్యులకు సులభంగా అర్థమవుతుంది. మచ్చుకు కొన్ని వివరణలు -

అయస్కాంతం 'సూదిని' తనవైపు లాక్కొంటుంది. చతురమతి, సౌశీల్యవతి అయిన స్త్రీ తన భర్తను తనవైపు ఆకర్షించుకొంటుంది. గాలికి అల్లాడే తీగె బలమయిన వృక్షాన్ని పెనవేసుకొంటుంది. గలగల, బిరబిర పారే ప్రవాహం సముద్రం కేసి ఉరకలేస్తుంది. ఇదే మోస్తరు మనస్సు పశుపతి పాదారవిందాలను పట్టుకొని నిరంతరం అటేలాగబడడం అనే లక్షణం భక్తి. పామరుల్ని తన రచన ద్వారా ఆకర్షించిన తాళ్లపాక అన్నమయ్య భక్తికి సంబంధించి చక్కటి కీర్తనలు రచించాడు.

'భక్తికొలదివాడే పరమాత్ముడు' అనే కీర్తనలో పరమాత్ముని ఆలంకారికంగా పట్టినవారి చేబిడ్డ, బట్టబయటి ధనము, పట్టపగటి వెలుగు, పచ్చిపాలలోని వెన్న, బచ్చుచేతి వొరగల్లు, పలుకులలోని తేట జీవుల ప్రాణమన్నాడు. చివరకు భక్తసులభుడు, పరతంత్రుడు హరి అన్నాడు. భక్తి ఒకటే పరమసుఖమని సారాంశం చెప్పాడు. భక్తికి సంకీర్తనం సులభోపాయమని తన రచనల ద్వారా ఉపాయం సూచించాడు. (సశేషం)

శ్రీమదాంధ్ర భాగవతం - తృతీయ స్కంధం

వచనానువాదం

- ఆచార్య డా॥ జక్కంపూడి మునిరత్నం

క. తనవారని పరులనియును
మనమున నెంచకయె ధర్మమాత్ర ప్రియుడై
జనులకు తనవర్తనచే
అనిశము బోధించువెన్నునభినుతిజేతున్

విదురుడి తీర్థ యాత్ర : సూతుడు శౌనకాదులతో మళ్ళీ చెప్పసాగాడు. మునీంద్రులారా! శుకమహర్షి పరీక్షిత్తుకు చెప్పడం కొనసాగించాడు.

భారత యుద్ధం ప్రారంభం కాకముందే విదురుడు అడవులకు వెళ్ళిపోయాడు. అక్కడ మైత్రేయ మహర్షిని సందర్శించాడు. సవినయంగా సాష్టాంగ ప్రణామం చేశాడు. శ్రీకృష్ణుడు పాండవ రాయబారిగా హస్తినకు వచ్చినప్పుడు దుర్యోధనుడి సౌధానికి వెళ్ళకుండా తన ఇంటికి రావడానికి కారణమేమిటో తెలియజెయ్యమని కోరాడు.

పరీక్షిత్తు శుకమహర్షి మాటలకు అడ్డు తగిలాడు.

"మహర్షీ! విదురుడు మైత్రేయుణ్ణి ఇంకా ఏయే రహస్యాలు అడిగాడు? వాటికి మైత్రేయుడు చెప్పిన సమాధానాలేమిటి? విదురుడు ఏయే పుణ్య తీర్థాల్లో స్నానం చేశాడు? ఎక్కడెక్కడ ఏ విధంగా సంచరించాడు? వీటన్నిటిని విశదంగా వివరించండి."

శుకుడు మళ్ళీ చెప్పసాగాడు.

"శ్రీకృష్ణుడు పాండవ రాయబారిగా వెళ్ళాడు. పాండవుల

విషయంలో కౌరవులు చేసిన దుండగాలను గుర్తు చేశాడు. ధర్మాత్ములైన పాండవులను శ్లాఘించాడు. పాండవులకు తమ రాజ్య భాగమిస్తే కౌరవ పాండవులు ఉభయులకు కూడా క్షేమకరంగా ఉంటుందని ధృతరాష్ట్రుడికి నచ్చ జెప్పజూశాడు.

శ్రీకృష్ణుడి మాటలు కౌరవులకు రుచించలేదు. కృష్ణుడు పిలిపించగా విదురుడు వచ్చాడు. పాండవులకు వారి రాజ్యభాగాన్ని ఇవ్వవలసిన ఆవశ్యకతను ధృతరాష్ట్రుడికి నొక్కి చెప్పాడు. అలా ఇవ్వక పోతే కలుగబోయే అనర్థాన్ని కూడా స్పష్టం చేశాడు. ఒక దుర్యోధనుడి కోసం వంశాన్ని నాశనం చేసుకోవద్దన్నాడు. అతన్ని పరిత్యజించైనా ఆత్మీయులను కాపాడమన్నాడు. విదురుడి మాటలు దుర్యోధనుడికి కోపం తెప్పించాయి. విదురుణ్ణి తూలనాడాడు. మెడబట్టి గెంటమన్నాడు. విదురుడి మనసు గాయపడింది. విల్లంబులు విసర్జించాడు. అడవికి వెళ్ళిపోయాడు.

విదురుడు పలు పవిత్ర పుణ్యక్షేత్రాలను సందర్శించాడు. గంగాది పుణ్య నదుల్లో స్నానం చేశాడు. పురాణ ప్రసిద్ధాలైన సిద్ధాశ్రమాలను చూశాడు. పర్వతాలను, సరోవరాలను విలోకించాడు. అపక్వ ఆహారాన్నే స్వీకరించాడు. పరివ్రాజకుడయ్యాడు. ప్రభాసతీర్థం చేరుకున్నాడు. కురుక్షేత్ర యుద్ధం, పాండవుల విజయం, కౌరవుల వినాశం అతని చెవికి వచ్చాయి. యెంతో బాధ కలిగింది. ఆ ప్రదేశంలో ఉండలేకపోయాడు. సరస్వతీ నదిలో స్నానం చేశాడు. అగ్ని, సూర్య, శుక్ర, పృథు, త్రిత, సోమ, సుదాస, కుమార, వాయు, యమ ఇత్యాది దేవతల నామాలతో ప్రసిద్ధాలైన పుణ్య తీర్థాలను సేవించాడు. మత్స్య, కురు, జాంగల దేశాలను దాటి యమునా నది దగ్గరకు వెళ్ళాడు. ఆ నదీ తీరంలో ఉద్ధవుణ్ణి దర్శించాడు. అతిశయించిన అనురాగంతో

ఆలింగనం చేసుకున్నాడు. అందరి క్షేమాలు తెలుసుకోగోరాడు. విదురుడి నోటి నుండి ఒకటి తరువాత ఒకటిగా ప్రశ్నలు వెలువడ్డాయి.

"బలరామకృష్ణులు కుశలంగా ఉన్నారా? వసుదేవుడు ఆరోగ్యంగా ఉన్నాడు కదా? దేవకీదేవి క్షేమమేనా? ఉగ్రసేనుడు కులాసాయేనా? సాత్యకి సంతోషంగా ఉన్నాడా? ప్రద్యుమ్నుడు బాగున్నాడా? అనిరుద్ధుడు ఆనందంగా ఉన్నాడు కదా? సాంబుడు క్షేమంగా ఉన్నాడా? అక్రూరుడు బాగున్నాడు కదా? చారుదేష్ణాదులు సంతోషంగా ఉన్నారా? పాండవులు బాగున్నారా? కుంతీదేవి క్షేమంగా ఉందా?

ధృతరాష్ట్రుడు సుఖంగా ఉన్నాడు కదా? తన కుమారులు తుంటరితనంతో నన్ను గెంటేస్తున్నా తమ్ముడని కూడా నన్ను పట్టించుకోలేదు. అతని వల్ల నాకు ఎంతో దుఃఖం కలిగింది. ఆ మహారాజుకు నరకం తప్పదు. పరమ శాంతుడైన నాకు దుఃఖమేమిటని నువ్వు అనుకుంటావేమో. అందరూ విష్ణు మాయకు లోబడినవాళ్ళే. అలా మాయా ప్రభావానికి లోబడినప్పుడు నాకిలా వ్యామోహం కలుగుతూ ఉంటుంది. నేనే కాదు బ్రహ్మరుద్రాదులు కూడా విష్ణు మాయకు వివశులు కావలసిందే. విష్ణు కరుణ నామీద ప్రసరించినప్పుడు నేను సుఖంగా ఉంటాను. ఆ కృష్ణుడి కరుణ వల్ల నాకు కలిగిన జ్ఞానంతో నా దోషాలనే చీకట్లు నశించాయి. ఆ పరతత్త్వం కోసం ఆరాటపడుతున్నాను.

కృష్ణుడు రాయబారం వచ్చినప్పుడు కౌరవులతన్ని బంధించేందుకు ప్రయత్నించారు. నానామాటలు అన్నారు. అయినా కృష్ణుడు వాటిని పట్టించుకోలేదు. దుర్మార్గులైన రాజులందరినీ హరించి భూభారాన్ని పోగొట్టాలనే ఉద్దేశంతోనే అలా ఉపేక్షించాడే కాని ఆయనకు చేతకాక కాదు. ఆ మహనీయుడు ద్వారకలో క్షేమంగానే ఉన్నాడు కదా? "

బుధులు ధర్మాన్నే చెబుతారని, దాన్ని అంగీకరించక మనసు గాయపరిచినవారిని విడిచి దూరంగా వెళ్ళిపోతారని విదురుడి ప్రవర్తన విదితం చేస్తుంది. తీర్థయాత్ర ప్రతివారి కర్తవ్యమని ప్రస్ఫుటం చేస్తుంది. ఆత్మీయులు కనిపించినప్పుడు అంతఃకరణాన్ని ఆవిష్కరిస్తే అది తేలిక అవుతుందనే అంశం విదురుడి మాటల్ని బట్టి విదితమౌతుంది. చెడు చేసిన వారికి నరకం తప్పదని బోధపడుతుంది. ఎంతటి వారైనా మాయకు లోబడక తప్పదు కాబట్టి చింతించి ప్రయోజనం లేదని అవగతమౌతుంది.

వాసుదేవ వైశిష్ట్యం : విదురుడి మాటలు వినగానే ఉద్ధవుడి మదిలో కృష్ణ నిర్యాణం మెదిలింది. దుఃఖం పొంగి పొరలింది. ముఖం వాడిపోయింది. శుకుడు చెప్పడం ఒక్క క్షణమాపి మళ్ళీ అందుకున్నాడు.

"రాజా ! ఈ ఉద్ధవుడు ఐదు ఏళ్ళ పిల్లవాడుగా ఉన్నప్పుడు తోటి బాలకుల్లో ఒకణ్ణి కృష్ణుడుగా భావించి సేవలు చేశాడు. తల్లి పిలిచినా పట్టించుకోలేదు. అటువంటి ఉద్ధవుడు కృష్ణ నిర్యాణాన్ని చెప్పలేక కుప్పకూలిపోవడంలో ఆశ్చర్యమేముంది. అప్పుడు ఉద్ధవుడి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. కంఠం గాద్గదికమయ్యింది. చేతులతో కళ్ళు తుడుచుకున్నాడు. విదురుడితో ఇలా అన్నాడు. "ఏమని చెప్పేది విదురా! యమధర్మరాజు అనే నల్లని నాగరాజు యాదవ వంశాన్ని కాటు వేశాడు. యాదవులంతా నశించారు. నా మనసు కలవరపడుతూ ఉంది. నోటిమాట పెగలటం లేదు. కృష్ణుడనే సూర్యుడస్తమించాడు. దానవుల గర్వాంధకారం నలుదిశలా ఆవరించింది. ధర్మం నశించింది. అధర్మం పెచ్చు పెరిగింది. శిశుపాలుడు మొదలైన దుర్మార్గులు కృష్ణుణ్ణి మాట్లాడిన దుర్భాషలు తలుచుకుంటే నా మనసు కుతకుతా ఉడికిపోతుంది. శ్రీకృష్ణుడు వారివారి స్వభావాలననుసరించి కొందరికి శాంతంగాను, కొందరికి భయంకరంగాను కనిపిస్తాడు. ఇతరుల అపరాధాలు అతన్ని బాధపెడుతున్నప్పటికీ వారి పట్ల కూడా వాత్సల్యాన్నే ప్రదర్శిస్తాడు. (సశేషం)

నరసింహావతార ప్రశస్తి

- ఆర్. శోభాదేవి

శ్రీ మహావిష్ణువు వరాహరూపంలో హిరణ్యాక్షుని సంహరించి భూదేవిని రక్షించాడు. సోదరుని మరణం హిరణ్యకశిపునికి శోకాన్ని, దోషాన్నీ కలిగించింది. శ్రీహరి మీద ద్వేషాన్ని పెంచుకున్నాడు. బ్రహ్మను గూర్చి తీవ్ర తపస్సుచేసి ఏవిధంగానూ మరణం లేకుండా వరాన్ని పొందాడు. వరగర్వంతో యథేచ్ఛగా సంచరిస్తూ దేవతలను, గోబ్రాహ్మణులను, సాధువులను హింసించసాగాడు. హిరణ్యకశిపుడు తపస్సులో వుండగా గర్భవతియైన లీలావతిని ఇంద్రుడు అపహరించాడు. అది గమనించిన నారదుడు ఆమెకు హరిభక్తుడు జన్మిస్తాడని, దుర్మార్గుడు కాడని ధైర్యం చెప్పి హిరణ్యకశిపునకు కోపం రాకుండా తాను ఆమెకు ఆశ్రమిచ్చాడు. ఆమెకు జ్ఞానబోధ చేయగా లీలావతి గర్భంలో వున్న శిశువు హరి భక్తిని బాగా ఆకళింపు చేసుకున్నాడు.

ఆ బిడ్డడే ప్రహ్లాదుడు. నీళ్ళు త్రాగుతున్నా, ఆహారం తీసుకుంటున్నా, ఆటపాటలలో, మాటలలో, నిద్రలో,మెలకువలో కూడా అతనికి హరి ధ్యానమే. తన సోదరుని చంపిన హరిని కీర్తించటం, ధ్యానించటం హిరణ్యకశిపునికి నచ్చలేదు. గురువుల శిక్షణలో తోటి బాలురతో మారగలడని తలచి ప్రహ్లాదుని శుక్రాచార్యుని పుత్రులైన చండామార్కుల వద్దకు విద్యాభ్యాసానికి పంపాడు.

కొంతకాలమయాక వచ్చిన ప్రహ్లాదుని తండ్రి బుజ్జగించుతూ నేర్చుకున్న విద్యలు తెలుపమని కోరాడు. అందుకు సమాధానంగా -

చదివించిరి నను గురువులు   చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబులు నే
చదివినవి గలవు పెక్కులు   చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ !

ఆ మాటలకు ఆనందంతో పొంగిపోయాడు హిరణ్యకశిపుడు. అది ఎంతోసేపు నిలువలేదు. ప్రహ్లాదుడు తన ధోరణిలో "శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, ధాస్యం, సఖ్యం ఆత్మనివేదనతో హరికి సర్వస్యశరణాగతి చేయవలెనని చెప్పాడు. మన కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు, మనస్సును ఆ పరమాత్మునియందే లగ్నం చేయాలి. గోవిందుని గూర్చి తెల్పని గురువు గురువు కాదు. హరిని సేవించమనని తండ్రి తండ్రే కాదు. శ్రీపతిని సేవించని ఈ శరీరం ఒక తోలు తిత్తితో సమానం''- అంటాడు. ఈ మాటలు విన్న హిరణ్యకశిపుడు ఆగ్రహోదగ్రుడైనాడు.

"ఐదేండ్లవాడు నన్నే ధిక్కరిస్తున్నాడు. నా శరీరంలో పుత్రుని రూపంలో వ్యాధి కలిగింది. దాన్ని వెంటనే తొలగించాలి" అని పలికి ప్రహ్లాదుని శిక్షించటానికి ఆజ్ఞాపించాడు. ఏనుగులచే త్రొక్కించినా, విష సర్పాలచే కరిపించినా, అగ్నిగుండంలో పడవేసినా, సముద్రంలో ముంచినా, విషం పెట్టించినా, నరికించినా, కొండ శిఖరాల నుండి త్రోయించినా. నవరంధ్రాలు మూయించినా, గదలతో మొత్తించినా ప్రహ్లాదుడు మరణించ లేదు. సరికదా తనను వేడుకొనలేదు. హరిస్మరణ మానలేదు. హిరణ్యకశిపుడు దిగులుతో ఆశ్చర్యపోయాడు. ఇక ఏమి చేయలేక గృహస్థులైన రాజులకు అవసరమైన ధర్మార్థ కామాలను బోధించమని గురువులను ఆదేశించాడు.

ఆ శాస్త్రాల వల్ల ఏమీ ప్రయోజనం లేదని తెలుసుకున్న ప్రహ్లాదుడు గురువులు జపతపాలకు వెళ్ళినపుడు తోడి బాలురకు మధురంగా హరినామం బోధించాడు. 'ఆ అచ్యుతుడు యజ్ఞయాదులు, వ్రతాలు, దానాలు, తపస్సుల చేత లభించడు. కానీ భక్తితో సులభంగా దొరుకుతాడు, అని వివరించాడు.

ప్రహ్లాదుని వలన మిగిలిన బాలురు కూడా చెడిపోతున్నారని గురువుల వల్ల తెలుసుకున్న హిరణ్యకశిపుడు కోపోద్రిక్తుడై - 'దేవేంద్రులే నన్ను ఎదిరించలేదు. అలాంటిది నీవు ఎవరి బలం చూచుకొని నన్ను ధిక్కరిస్తున్నావు' అని గద్దించాడు.

వినయంతో ప్రహ్లాదుడు : బలయుతులకు దుర్బలులకు
బలమెవ్వడు నీకు నాకు బ్రహ్మాదులకున్
బలమెవ్వడు ప్రాణులకును
బలమెవ్వడట్టి విభుడు బలమ సురేంద్రా!

'తండ్రీ ! నీకు భయపడి ఎవరూ నీకు నిజము చెప్పలేదు. లోకాలన్నీ జయించావు కానీ నీలోని అరిషడ్వర్గాన్ని జయించలేకపోయావు. అనగా విన్న హిరణ్యకశిపుడు "ఆ విష్ణువు సర్వత్రా వ్యాపించియున్నాడంటున్నావు గదా! ఈ స్తంభంలో చూపించగలవా" అని దానిని తన చేతితో చరిచాడు. ఆ స్తంభం ఫెళఫెళారావాలతో ఛిన్నాభిన్నమైంది. దేదీప్యమానమైన దివ్యతేజస్సుతో నృసింహస్వామి ఆవిర్భవించాడు భయంకర రూపంతో. నర-సింహరూపంతో రాత్రి పగలు గాక, సంధ్యాసమయంలో గృహానికి లోపల వెలుపల గాక ద్వార బంధం మధ్య, ఆకాశం, భూమి కాకుండా తన తొడలపై ప్రాణం వున్నవీ లేనివీ గాని గోళ్ళతో బ్రహ్మ యిచ్చిన వరాలకు భంగం కలుగకుండా హిరణ్యకశిపుని వధించాడు. ప్రహ్లాదుని దయతో లాలించాడు.

అవతార తత్త్వం: హిరణ్యాక్షుడు బంగారంపై మోహం కలవాడు. హిరణ్యకశిపుడు అంతా తానే అనుభవించాలనుకుంటాడు. 'కశిపుస్త్వన్న మాచ్ఛాదనం ద్వయం'అని అమరకోశం చెబుతుంది. హిరణ్యాన్నే, భోజనంగా ఆచ్ఛాదనగా గలవాడు. స్వార్థంతో ఐహిక సుఖాలకు లోబడి అహంకారంతో విష్ణుని ఆరాధించవద్దని, తననే అరాధించమంటాడు. తన బుద్ధి అనే బ్రహ్మ వద్ద చావు లేకుండా వరాన్ని పొందాడు. ఎంత అనుభవించినా తృప్తి చెందడు. ఆనందరూపుడైన పరమాత్ముని అనుభవిస్తూ ఆహ్లాదాన్ని పొందేవాడు ప్రహ్లాదుడు. పరమ సత్యము, నిత్యమైన ఆనందాన్ని ఏ శక్తీ రూపుమాపలేదు. అందుచే ప్రహ్లాదుడు నీటితో, నిప్పుతో, విషము వలన కానీ మరణించలేదు. హిరణ్యకశిపుడు మూర్ఖత్వంతో తెలుసుకోలేకపోయాడు. సర్వవ్యాపకమైన పరమాత్వతత్త్వం స్తంభంలో ప్రకటితమైంది. ఇంద్రియ విషయాలకు దూరమైన నిశ్చలమైన మనస్సులోనే పరమాత్మ ఆవిర్భావం జరుగుతుంది. రాక్షసి ప్రవృత్తి వాసనలు నశించి అఖండానంద బ్రహ్మసాయుజ్య స్థితికి చేరాడు హిరణ్యకశిపుడు.

సాధకుడు ఐహిక సౌఖ్యాలలో మునిగివున్నంత కాలం లోపల వుండే పరమానందానుభూతిని పొందలేడు. పంచభూతాల వలన పరమానందం లభించదని తెలుసుకోగానే ఆనందరూపమైన పరమాత్మనే కోరుకుంటాడు. అందుకే హిరణ్యకశిపుడు విష్ణువు ఉనికిని తెల్పమన్నాడు. మానవుడు ఐహిక సుఖాలకు దూరమై పరమాత్మ కోసం అన్వేషించాలి. నేతినేతి ఇది కాదు ఇది కాదు అని వెదుకుతూ చివరకు తనలోనే వున్న (పరబ్రహ్మలో) బ్రహ్మానందంలో లీనమైపోతాడు సాధకుడు.

మనకున్న వానిలో ఇతరులకు సహాయం చేస్తే అది దానం అనబడుతుంది. మనకోసం ఆలోచించకుండా ఇతరుల శ్రేయస్సు కోరి చేసిన సహాయం "త్యాగం" అనబడుతుంది.

Statement of Ownership and other Particulars of Vedantha Bheri (FORM IV See Rule 8)

01. Place of Publication	:	Srikalahasti
02. Periodicity of its Publications:		Monthly
03. Printer's Name	:	B.Viswa Natha Raju
Whether Citizen of India ?	:	Yes
Address	:	C.N.PRINTERS, Prakasam Road, TIRUPATI
04. Publisher's Name	:	Vidyaswarupanandagiri Swamy
Whether Citizen of India ?	:	Yes
Address	:	Sri Sukabrahma Ashramam Swami Vidyaprakasananda Nagar, Sri Sukabrahma Ashram (P.O.) SRIKALAHASTI - 517640
05. Editors Name	:	Vidyaswarupanandagiri Swamy
Whether Citizen of India ?	:	Yes
Address	:	Sri Sukabrahma Ashramam Swami Vidyaprakasananda Nagar, Sri Sukabrahma Ashram (P.O.) SRIKALAHASTI - 517640
06. Name and Address of Indiduals : Who own the News Paper Partners of Share holders holding more than one percent of the total Capital		Vidyaswarupanandagiri Swamy Sri Sukabrahma Ashramam Spiritual Institution Srikalahasti - 517640 Chittoor District A.P.

I Vidyaswarupanandagiri Swamy hereby declare that the particulars give above are true to the best of my knowledge and belief.

Date : March 2021 **(Sd/-) Vidya Swarupanandagiri Swamy**

Signature of the Publisher

వేదాన్తభేరి పత్రికకు ఈ క్రింది వారు పోషక చందా పంపినారు

(1). రఘువీర్ కమలాపూర్ (బెంగుళూరు)	-	రూ. 2000/-
(2). భవాని (సికింద్రాబాద్)	-	రూ. 2000/-
(3). పట్నం శేషయ్య (తాడూరు)	-	రూ. 2000/-
(4). వి.బాలరెడ్డి (తాడూరు)	-	రూ. 2000/-
(5). సందీపకుమార్ (హైద్రాబాద్)	-	రూ. 2000/-
(6). అవిజ నారాయణమ్మ (పర్ల)	-	రూ. 2000/-
(7). జి.చంద్రమోహన్ (హైద్రాబాద్)	-	రూ. 2000/-
(8). కె.జయమ్మ (శ్రీకాళహస్తి)	-	రూ. 1000/-
(9). వి.భార్గవి లత (చెన్నై)	-	రూ. 2000/-
(10). బి.పరమేశ్వర ప్రసాద్ (అచ్చంపేట)	-	రూ. 2000/-
(11). వేగి రామకృష్ణ (విశాఖపట్నం)	-	రూ. 2000/-
(12). మంచుకొండ నరసింహులు (ఆకుతోటపల్లి)	-	రూ. 1500/-
రెండవమారు		
(13). గంగాప్రకాశ్ (వర్నీ)	-	రూ. 2000/-
(14). అక్కం గోన్ (శాతనకోట)	-	రూ. 2000/-
(15). బి.మీనాక్షి (హైద్రాబాద్)	-	రూ. 2000/-
(16). ఉప్పు ఈశ్వరయ్య (జమ్మలమడుగు)	-	రూ. 2000/-
(17). డా॥ వి.వెంకటేశ్వర్లు ఎల్.ఐ.ఎం.(దుగ్గిరాల)	-	రూ. 2000/-
(18). పి.లక్ష్మీదేవి (సికింద్రాబాద్)	-	రూ. 2000/-
(19). వింజమూరి జీవనకుమార్ (తణుకు)	-	రూ. 2000/-
(20). కె.సాంబశివరావు (విజయవాడ)	-	రూ. 2000/-
(21). విజయలక్ష్మి బి.సి. (బెంగుళూరు)	-	రూ. 2000/-

వేదాన్తభేరి 2020 సంవత్సర చందా 2020 డిశంబరు నెలతో ముగిసినది. కాబట్టి వెంటనే నూరు రూపాయలు పంపి మీ చందాను రెన్యువల్ చేసుకోండి. చందా కట్టని వారికి మార్చి నుండి పత్రిక ఆపివేయబడును.

వార్తలు

(01). 10-02-2021వ తేది బుధవారం మాసశివరాత్రి సందర్భంగా ఆశ్రమ శివాలయంలోని నర్మదేశ్వర మహాదేవునకు ప్రదోషకాలంలో రుద్రాభిషేకం, బిల్వార్చన చేయబడినది.

(02). 13-02-2021 తేది హైద్రాబాద్ సుభద్రాచారిటబుల్ ట్రస్టు చైర్మన్ పి.మునికృష్ణయ్య గారిచే తనతోటి ఇచట చదివిన నేస్తం గాన గంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం స్మారకంగా శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్ హైస్కూలులో విద్యార్థులు భోజనం చేయడానికి ఇరవై లక్షల రూపాయలతో నిర్మించిన హాలుకు నిర్మించిన లక్షల రూపాయలతో హాలుకు శ్రీ శుకబ్రహ్మాశ్రమ స్వాములవారిచే ప్రారంభోత్సవం చేయబడినది.

(03). 17-02-2021 బుధవారం (ఇంగ్లీషు తేదీ ప్రకారం) శ్రీశ్రీశ్రీ రామకృష్ణ పరమహంస జన్మదినోత్సవం శ్రీశుకబ్రహ్మాశ్రమంలో జరుపబడినది. శ్రీ పరమహంస చిత్రపటానికి షోడశోపచార పూజ- అర్చన జరిగినది. మధ్యాహ్నం గిరిజన బాలులకు అన్న సంతర్పణ చేయబడినది.

(04). ఆశ్రమంలో ప్రతిరోజు సాయంకాలం సత్సంగంలో పూజ్యశ్రీ సర్వాత్మానందగిరిస్వాములవారు భాగవతంపై ప్రవచన చేస్తున్నారు.

(05). 19-02-2021 తేది శుక్రవారం కృత్తిక సందర్భంగా ఆశ్రమ శివాలయంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి ప్రదోషకాలంలో అభిషేకం, అర్చన జరిగినది.

(06). 28-01-2021 తేది పూర్ణిమ గురువారం నాడు శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డికండ్రిగగ్రామ గిరిజన కాలనీలో చెంచులక్ష్మికి గిరిజనులచే పూజ చేయించి నామ సంకీర్తన జరిపి శ్రీ శుకబ్రహ్మాశ్రముచే (గిరిజనులకు) అన్న సంతర్పణ చేయబడినది.

(07). ఆశ్రమ కంటి ఆసుపత్రిలో 2021 జనవరి నెలలో ఓ.పి.లో **361** మందికి కంటి చికిత్సలు, సర్జరీ విభాగంలో **13** మందికి కంటి పొరలు తీసి కళ్ళలో లెన్సు అమర్చబడినవి.

పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాములవారి రచనలు చదవండి, చదివించండి.

		రూ.
1.	గీతామకరందము (తెలుగు)	350.00
2.	గీతామకరందము (ఇంగ్లీషు)	400.00
3.	యోగవాసిష్ఠ రత్నాకరము	300.00
4.	రామాయణ రత్నాకరము	300.00
5.	భాగవతరత్నాకరము	300.00
6.	భారతరత్నాకరము	300.00
7.	ఉపనిషద్రత్నాకరము	150.00
8.	మోక్షసాధనరహస్యము	100.00
9.	The Secret of Liberation	200.00
10.	Lecturers on Geetha	200.00
11.	గీతోపన్యాసములు	120.00
12.	బ్రహ్మచర్యవిజయము	60.00
13.	బ్రహ్మానంద వైభవము	30.00
14.	ఆత్మానుసంధానము	50.00
15.	అమృతబిందువులు	50.00
16.	స్థూలాక్షరి తాత్పర్యగీత	70.00
17.	పరమార్థ కథలు	120.00
18.	స్వాములవారి జీవిత చరిత్ర	100.00
19.	ఉపనిషత్ కథలు	40.00

గ్రంథములు కావలసినవారు పైకనిన ప్రకారము వీటి ధరలను ఎం.ఓ. ద్వారాగానీ, చెక్కు ద్వారా గాని, శ్రీ శుకబ్రహ్మాశ్రమము, శ్రీశుకబ్రహ్మాశ్రమము పోస్టు, శ్రీకాళహస్తి - 517 640 అను చిరునామాకు పంపగలరు. పోస్టేజి అదనము.

Regd.No. TRP / 123 / 2021 - 23 March 2021 Rs.10/- R.No.8139/63
Date of Publication 26-02-2021, Permitted to post : 29th, 30th every month.

శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో గోపూజ

ఈ పేజీ స్థల దాతలు

సుభద్రా చారిటబుల్ ట్రస్టు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం